సంపుటం 11 సంచిక 336 100975 స్థాపితం 1925 రిజిష్టరు నంబరు 45

గోలకొండపత్రిక

19—12—1958 హైదరాబాద్ శుక్రవారం

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ.

4 పేజీలు 7 నయా పైసలు

చిన్న మొత్తాల పొదుపుఉద్యమం

అన్నిపక్షాల సహకార సాధనకై ముఖ్యమంత్రి సంప్రదింపులు

హైదరాబాద్, డిసెంబర్ 18

ముఖ్యమంత్రి ఎన్. సంజీవరెడ్డి ప్రతిపక్షాల ప్రతినిధులు పి. సుందరయ్య పి వెంకటసింగరావు వి. గోపాలకృష్ణయ్యగారలకలసి చిన్న మొత్తాల పొదుపు ఉద్యమాన్ని వీలైనతరంచేయుటకు తీసుకొనవలసిన చర్యలగూర్చి చర్చించారు వీరి సమావేశంలో ఆర్థికమంత్రి కె బ్రహ్మానందరెడ్డి చిన్న మొత్తాల పొదుపు ఉద్యమ డైరెక్టర్ ఆర్థిక శాఖ కార్యదర్శి, ఉపకార్యదర్శి ప్రాంతీయ నేషనల్ సేవింగ్స్ ఆఫీసర్ పాల్గొన్నారు. ఈఉద్యమాన్ని బాగా ప్రచారం చేయుటలో అన్ని రాజకీయ పక్షాల సహకారాన్ని సాధించుటకు కోరనైనది.

గొప్ప వేలం

5—1—1959 తేదీన ఉ॥ 10—0 గం॥ హైదరాబాదు ముషీరాబాదు మెయిన్ రోడ్‌పైన చిక్కడ్‌పల్లియందు.

(840) మరియు (546) చ॥ గజములు విస్తీర్ణము గల హైదరాబాదు పురపాలక సంఘం వారిచే మంజూరి చేయబడిన రెండు ప్లాట్లు విద్యుచ్ఛక్తి సల్లా మరికి కాల్వల నదుపాయములు గలవు. ఇండ్లు షాపులు కట్టుటకు మంచి రోడు.

ఆర్. ఆర్. ఆక్షనీర్

గోషామహాల్, బేగంబజార్

హైదరాబాద్.

పేకమిటీ సిఫారసుల అమలుకై అదనంగా రు. 4 కోట్ల ఖర్చు

ఎక్కడ కావాలన్నా మంత్రులు లభ్యం

కాని దేశాభ్యున్నతికి ఇంజనీర్లు, శాస్త్రజ్ఞులు, సాంకేతిక నిపుణులు ముఖ్యులని ప్రధాని ఉద్బోధ

అహ్మదాబాద్, డిసెం 18

"ప్రపంచంలో ఎక్కడైనా గాని మంత్రులు ఎంతమంది కావలసి వస్తే అంతమంది దొరుకుతారు. ప్రపంచ పరిస్థితులు మారి పరిపాలకులు వైదొలిగి శాస్త్రజ్ఞులు, ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులకు చోటివ్వాలి; ఇందులో తభావతు ఏమీలేదు. దేశ పరిపాలనలో ఐ.సి ఎస్. ఉద్యోగులు ముఖ్యులు. కాని ఈనాడు మంత్రులకన్న ఇంజనీర్లు, శాస్త్రజ్ఞులు ఇంకా ముఖ్యులు" అని నిన్న ప్రధాని నెహ్రూ ఉద్ఘాటించారు.

ఎక్కువ లాభాలు, ఎక్కువ జీతాల దృష్ట్యా ఆలోచించడానికి అలవాటు పడవలదని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎక్కువ జీతాలుండరాదని నేను అనను. కాని ప్రస్తుత దేశ పరిస్థితిలోను, మనం వెచ్చించాల్సి వచ్చే అనేక ప్రాజెక్టుల దృష్ట్యాను పొదుపరితనం ముఖ్యం. కొన్నాళ్ళు కష్టపడినా పడాల్సి ఉంటుంది. తగినంత మిగులును సాధించే వరకూ మనం ఓపిక పట్టాలి అని శ్రీ నెహ్రూ నిన్న ఇక్కడ ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ ఉద్బోధించారు.

విలేఖరుల గోష్ఠి

ప్రధాని నెహ్రూ విలేఖరుల గోష్ఠిలో కూడా పాల్గొన్నారు. పెల్యూల్లు కులాలు తెగలకు రిజర్వుడుస్థానాల అవకాశాన్ని రాజ్యాంగంలో ఇంకా ఉంచడంపట్ల ప్రాధాన్యాన్ని విలేఖరుల గోష్ఠిలో నెహ్రూ వెల్లడించారు. ఈ రిజర్వేషన్లు నాకు గిట్టవు, అవి ఎప్పుడు తొలుగుతాయో కూడా నాకు తెలియదు అని ఒక ప్రశ్నకాయన అన్నారు. కొందరు దేశస్థులు ఎల్లకాలం దళిత పరిస్థితుల్లోనే ఉండడం నాకిష్టంలేదని ఆయన అన్నారు.

బహు భాషా రాష్ట్రాలు కొన్ని ఏర్పాటు చేయడంలో తన నిజాయితీని గురించి భిన్నవాదులకు తాను నచ్చజెప్పడంలో విజయం పొందని స్థితిపట్ల ఒక్కొక్కప్పుడు తనకు విసుగు కూడా వేస్తుందని ప్రధాని నెహ్రూ ప్రస్తావించారు. ద్విభాషా బొంబాయి రాష్ట్రాన్ని గురించి తిరిగి ఆలోచన ఉంటుందా అని ఒక విలేఖరి ప్రశ్నించాడు.

బొంబాయి సమస్య ఎంత ఎక్కువ ఆలోచిస్తే అంత ఎక్కువగా నేను ఏక భాషా రాష్ట్రాలకు వ్యతిరేకుడుగా మారుతున్నాను. భవిష్యత్తు దృష్ట్యా యోచిస్తే విశాలరాష్ట్రాలే మంచివని పిస్తున్నది" అని నెహ్రూ జవాబిచ్చారు.

పరిపాలనా వ్యవహారాల్లో తాను రాష్ట్రాలమధ్య తేడాను చూపరాదు గాని అంటూ ఏమయినా మద్రాసు బొంబాయి రాష్ట్రాలు దేశంలో కెల్ల ఉత్తమ ప్రగతి రాష్ట్రాలని ప్రధాని నెహ్రూ అభిప్రాయం వెల్లడించారు

అఖిలపక్ష ఆహార ప్లానింగ్ కమిటీలు

దేశంలో ప్రధానమైన రెండు సమస్యలకు సంబంధించి ఎక్కువ మందితో కలిసి చర్చించి ఎక్కువ మద్దతును పొందడానికి వీలుగా అఖిలపక్ష ఆహార—ప్లానింగ్ కమిటీలు ఏర్పాటు చేయాల్సిందిగా తాను రాష్ట్రాలను కోరానని నిన్న విలేఖరుల గోష్ఠిలో ప్రధాని నెహ్రూ ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులోని వివిధ పక్షాల వారితో 10 మంది సభ్యులుగల అఖిలపక్ష కమిటీని ఏర్పరస్తుందనికూడా ఆయన అన్నారు ప్లానింగ్‌ను పార్టీ వ్యవహారాలుగా చూడరాదని ఆయన విజ్ఞప్తిచేశారు

ఈ మధ్య కాంగ్రెసు కార్యవర్గం ప్రణాళికాదాయాన్ని సాధించే విషయమై పట్టూత్రాలను సూచిస్తూ తయారు చేసిన ముసాయిదా తీర్మానం చాల ప్రధానమైనదని శ్రీ నెహ్రూ అన్నారు.

త్వరలో సీలింగులను గూర్చి నిర్ణయం

భూమి కమతాల సీలింగును గురించిన కాంగ్రెసు కార్యవర్గ తీర్మానంపై సాధ్యమైనంత త్వరలో చర్యలు తీసుకోబడుతాయనీ ఇలాంటి వాటిలో ఆలస్యం జరిగితే సందిగ్ధత పెరుగుతుందనీ నెహ్రూ వ్యాఖ్యానించారు.

జాతీయాభివృద్ధి సంఘం నిర్ణయాలైన ఆహారధాన్యాల టోకు వ్యాపార ప్రభుత్వ నిర్వహణ, గ్రామ సహకార సంఘాలను గురించి కూడా ప్రధాని నెహ్రూ వివరించారు.

భూ సంస్కరణల ముఖ్యోద్దేశం కమతాలను స్థిరపరిచి మిగిలిన భూమి భూములేనివారికి ఇవ్వడమేనంటూ శ్రీ నెహ్రూ సేద్యయోగ్యమైపడావు పెట్టబడిన భూమి దేశంలో 11 కోట్ల ఎకరాలుందనీ ప్రజలు వాటిని సేద్యానికి తేవాలనీ విజ్ఞప్తి చేశారు.

ఇండియాలో సహకార సేద్యమే తరణోపాయమని మరో ప్రశ్నకాయన జవాబిచ్చారు—

బహిరంగ సభలో మాట్లాడుతూ శ్రీ నెహ్రూ భూసంస్కరణలకు అనువైన వాతావరణాన్ని తయారు చేయడంలో ఆచార్య వినోబాభావే కావిస్తున్న ప్రచార కృషిని ప్రశంసించారు— బహిరంగ సభలో ఆచార్య భావేకూడా మాట్లాడారు— ఆయన పండిట్‌జీ తనకు వైనాలో భూసమస్య పరిష్కారమైన రీతుల్ని వెల్లడించారనీ తాను కేవలం "పోస్టుమన్" గా మాత్రమే యీ విషయాలు మీకు చెప్పానని అన్నారనీ పేర్కొన్నారు—

అదనపు పన్నులు అనివార్యం కాగలవని ముఖ్యమంత్రి ప్రకటన

వచ్చే సంవత్సరం మధ్యలో తెలంగాణలో మునిసిపల్ ఎన్నికలు

శాసన సభలో మంత్రి వెల్లడి

హైదరాబాద్, డిసెం 18

స్థానిక స్వపరిపాలనా మంత్రి శ్రీ డి. సంజీవయ్య నేడు శాసన సభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ తెలంగాణా ప్రాంతంలో మునిసిపాలిటీలకు ఎన్నికలు సమీకృత మునిసిపల్ చట్టం అమలుకు వచ్చిన తరువాత వచ్చే సంవత్సరం మధ్యలో జరుగుతాయన్నారు.

హైదరాబాద్ గ్రామ పంచాయతీల నియమాలు జారీఅయిన తరువాత పంచాయితీలకు ఎన్నికలు జరుగుతాయని ఆయనన్నారు.

కమ్యూనిస్టుపక్ష మంత్రి శ్రీ మందుముల నరసింగరావు ఒకప్రశ్నకు జవాబిస్తూ నిజాం చక్కెర ఫ్యాక్టరీకి నిజామాబాదు నుండి గలరోడ్డును రు. 15 లక్షల ఖర్చుతో బాగు చేయడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం రెండున్నర లక్షలు ఖర్చు చేయబడును.

విమాన ప్రమాదంలో 6గురి మృతి

కొలంబో, డిసెంబర్ 18

సిలోన్ తూర్పు కోస్తా నుండి బయల్దేరిన రాయల్ సిలోన్ ఎయిర్ ఫోర్స్ విమానం ప్రమాదానికి లోనైనందున అందులోగల ఆరుగురు మరణించారని భావింపబడుచున్నది- ఈవిమాన ప్రమాదం నేటిమధ్యాహ్నంజరిగినది- ఇంకా పూర్తివివరాలు అందలేదు-

రెండుదినాలపాటు ఐసెనుహోవర్ విందు

వాషింగ్టన్, డిసెం 18

అమెరికాఅధ్యక్షుడు ఐసెన్‌హోవర్ ఆయన సతీమణి కలిసి గతరాత్రి వాషింగ్‌టన్‌లోగల 88 విదేశీ రాయబారులు వారి ఉద్యోగులకు విందు చేశారు. వైటుహౌస్‌లో తగినంతచోటు లేనందున యీవిందు నేటిరాత్రి కూడ జరుపబడింది. రెండుదినాలుగా నిర్వహింపబడిన ఇలాంటి ప్రభుత్వ విందు యీ మధ్య ఎన్నడూ జరిగినవాటి వంటిది కాదు.

1958 నవంబర్ మొదటితేదీనుండి సిఫారసుల అమలు

కేంద్రంనుండి రు. 50 లక్షల సబ్సిడీకై ఆశ

హైదరాబాద్, డిసెంబర్ 18

రాష్ట్రపే కమిటీ సిఫార్సుల్ని యావత్తూ ప్రభుత్వం ఆమోదించినదనీ కాగా నాన్ గెజిటెడ్ ఉద్యోగుల జీతాలు ఇతర రాష్ట్రాలన్నింటితో చాలవరకు అనుకరించి ఉండగలవనీ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు ప్రకటించారు. కొత్త పే స్కేళ్లు గడచిన నవంబరు 1 (.9.8) నుండి అమల్లోకి వస్తాయి.

పే కమిటీ సిఫార్సుల్ని అమలు జరపడానికి అదనంగా 4 కోట్లు ఖర్చవుతుందనీ ఇందు 50 లక్షలు కేంద్రం సబ్సిడీగా ఇచ్చినా మిగిలిన మొత్తం సేకరించడానికి అదనపు పన్నులు తప్పవనీ ముఖ్యమంత్రి అన్నారు.

పే కమిటీ సిఫార్సులు నేడు అసెంబ్లీలో ప్రతిపాదింపబడ్డాయి.

రాష్ట్రాన్ని ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన గత మే నెలలో ఏర్పాటైన పే కమిటీ ప్రభుత్వోద్యోగులు లోకల్ బాడీల క్రింది ఉద్యోగుల జీతాలను పరిస్థితుల్ని పరిశీలించింది. వీరి పరిశీలన రు 250 కన్న తక్కువ జీతం ఉన్నవారికి సంబంధించి జరిగింది. ప్రభుత్వ పారిశ్రామిక వ్యవస్థల్లోనివారికి యీ సిఫార్సులు వర్తించవు.

ప్రస్తుతం కొన్ని వందల సంఖ్యలో ఉన్న పే స్కేళ్ళు కేవలం 88 కు తగ్గించబడ్డాయి.

నాల్గో తరగతి ఉద్యోగులకు నెలకు రు. 56

రాష్ట్రంలో మొత్తం 41వేల మంది నాల్గో తరగతి ఉద్యోగులున్నారు. 1957కు పూర్వం వీరి జీతాలు రు 41 నుండి 43 లోపు ఉండేవి. ఈ జీతాలు ఇప్పుడు రు. 53కు పెంచాలని (బేసిక్ రు. 28, డి. ఏ రు. 30) పే కమిటీ సిఫార్సు చేసింది.

సెమిస్కిల్డువారికి రు. 71

డయివర్డు మున్నగు సెమిస్కిల్డు ఉద్యోగులకు రు. 71 నెలకు వేతనం ఉండాలని (బేసిక్ రు. 41,డి.ఏ 30) కూడా సిఫార్సు చేయబడింది.

క్లార్కులకు రు. 84

ఇక ఆఫీసు గుమాస్తాలకు రు. 84 నెలసరి వేతనం ఉంటుంది. (బేసిక్ రు, 50, డి ఏ రు. 34)

మరి కార్యనిర్వహణ, సాంకేతిక పదవులలోని వారికి వారాయా నిపుణతలను సాధించడానికి వ్యయించిన కాలము ధనము దృష్టిలో ఉంచుకుంటూ ఉద్యోగాలకై జీతాల మెరమెరవల్ల ఇతర రాష్ట్రాలకు వారు వెళ్ళిపోకుండా వుండేట్లుగానే గ్రేడ్లు ఏర్పాటు చేయబడ్డాయని ముఖ్యమంత్రి ప్రకటించారు.

అన్ని తరహాలవారికి కరువుభృతిని నిర్ణయించడంలో ప్రస్తుత ధరలు మున్ముందు బహుళా పెరిగే అవకాశాలు, హౌస్ రెంట్ అలవెన్సు మున్నగు ఇప్పటి అలవెన్సులు అన్నీ దృష్టిలో ఉంచుకొనే నిర్ణయాలు తీసుకోబడినట్లు శ్రీసంజీవరెడ్డి అన్నారు. ప్రస్తుత అలవెన్సులన్నీ కలిపివేసి పే కమిటీ ఒకే కరవుభృతి అని పేర్కొన్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు.

ఉద్యోగుల ఇష్టప్రకారం స్కేళ్ల ఎన్నిక

ఇప్పటి పే స్కేళ్ళలోనే ఉండదలిచేది లేదా కొత్త పే స్కేళ్ళకు మారదలిచేది ఉద్యోగులు ప్రభుత్వానికి తెలిపేందుకు మూడు నెలల గడువు ఇవ్వబడుతుంది. కొత్త స్కేళ్ళను కోరుకుంటే వారి ప్రారంభ వేతనం ఇప్పుడు వారికి లభిస్తున్న మొత్తంకన్న తక్కువ కాకుండా స్థిరపరుపబడుతుంది. అంటే ప్రస్తుతమునకు వెంటనే లభించే ఉన్నతి స్థాయిలో ఐదేళ్ళకొక ఇంక్రిమెంటు చొప్పున రెండు ఇంక్రిమెంట్లకు ఎక్కువ కాకుండా కలుపుకొని కొత్త స్కేళ్ళలో ప్రారంభ వేతనము నిర్ధారిస్తారు.

ఆంధ్ర, తెలంగాణ పే స్కేళ్ళ తేడాలతో అసంతృప్తి పొందుతున్న పరిస్థితి ఉన్నందున ఉద్యోగులందరూ కొత్త స్కేళ్ళనే ఎన్నుకోగలరని ముఖ్యమంత్రి ఆశించారు.

టీచర్లకు, లోకల్ బాడీల క్రింది ఉద్యోగులకు వేరే ప్రకటన

దాదాపు 70 వేల మంది టీచర్లు రాష్ట్రంలో చాల తక్కువ జీతాలతో కష్టపడుతున్నారనీ ముఖ్యంగా ఎయిడెడ్ స్కూళ్ళు లోకల్ బాడీల క్రింద ఉపాధ్యాయుల దుస్థితి తారెడుగుదుననీ కాగా వారికోసం తాను ప్రత్యేకంగా జీతాల హెచ్చింపు విషయంలో వేరే ప్రకటన చేస్తాననీ ముఖ్యమంత్రి తెలియజేశారు. ప్రస్తుత పేకమిటీసిఫార్సులు టీచర్లుకాని లోకల్ బాడీల ఉద్యోగులకు సంబంధించినవి కావు వారినిగురించి కమిటీ వేరే నివేదిక కొద్దిరోజుల్లో తయారు చేయనున్నట్లు ముఖ్యమంత్రి అన్నారు.

ఉద్యోగ నియమ నిబంధనలుకూడా వేరే ఆలోచింపబడుతున్నట్లాయన ప్రస్తావించారు.

అదనపు ఆదాయానికై పే కమిటీ కావించిన ప్రతిపాదనల్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదనీ అధిక పన్నులకై ప్రతిపాదింపబడే సూచనలను శాసన సభ్యులు సానుభూతితో పరిశీలించి ఆమోదించగలరని కోరుతున్నాననీ ముఖ్యమంత్రి అన్నారు.

పేకమిటీ నివేదిక ఏకగ్రీవంగానే సమర్పించబడింది. అందులో ప్రతిపక్ష నాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య కూడా సభ్యులే.

అదనపుపన్నుల సూచనలు

పే కమిటీ సూచించిన అదనపు పన్నుల విధానాలు ఇలా ఉన్నాయి: (1) భూమికి చెందిన అన్ని రకాల పన్నులనుండి ఒక కోటి అదనపు ఆదాయం వచ్చేట్లు సవరణ. (2) మైలుకు 5 నయాపైసలచొప్పున ఆంధ్రపాంతంలో బస్సు ప్రయాణపు రేట్ల హెచ్చింపు [3] సరుకులు కొంటోయే శకటాల యజమానులు ప్రస్తుతం చెల్లించే సర్ఛార్జి రేటు పెంపుదల [4] అన్ని కంట్రాక్టుల విషయంలో గ్రేడులవారీగా రిజిస్ట్రేషన్ ఫీజు [5] పి. డబ్ల్యు. డి; ఎక్సయిజు తదితర కంట్రాక్టర్లపై రిజిస్ట్రేషన్ ఫీజు విధింపు [6] ఋణదాతలపై లెవెన్సుఫీజు [7] పట్టణ ప్రాంతాలలో వ్యవసాయేతర ప్రయోజనాలకు వినియోగింపబడుతున్న వ్యవసాయ భూములపై పన్ను.

మంజూరిచేసిందాఅనీ, వంశధార ప్రాజక్టు పరిస్థితి ఏమిటనీ కొందరు సభ్యులు నిర్దిష్టమైన సమాధానాన్ని తెలుసుకొనగోరారు—

ప్లానింగుకమీషన్ తుంగభద్ర ఎగువకాలువ ప్రాజక్టును ఆమోదించి తొలిదశ అమలుకు మంజూరి చేసిందని ఆర్థికమంత్రి అన్నారు— వంశధార ప్రాజక్టు నిర్మాణాన్ని త్వరలోనే చేపట్టడం సాధ్యమనే ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు.

అప్రోప్రియేషన్ బిల్లుకు శాసనసభ ఆమోదం

ప్రభుత్వం బయటి పరిశ్రమలకు గాక రాష్ట్రంలోని పరిశ్రమల అభివృద్ధికే పెట్టుబడి పెట్టాలని ప్రతిపక్షనాయకుని విజ్ఞప్తి

హైదరాబాదు, డిసెం 18

ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు రాష్ట్ర శాసనసభలో అప్రోప్రియేషన్ బిల్లుపై జరిగినచర్చకు జవాబిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తాతాలో కోమోటివ్ మరియు ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ కంపెనీకి పెట్టినపెట్టుబడి చాల సక్రమమైనదనీ, 9 శాతం డివిడెండ్ లభించినదనీ అన్నారు.

రాష్ట్ర కన్సాలిడేటెడ్ నిధినుండి రు. 36 46,100ను 1958—59 సంవత్సరానికి వినియోగించడానికి యీ బిల్లు ప్రభుత్వానికి అధికార మిస్తున్నది. ఎక్కువ చర్చలేకుండానే యీ బిల్లును శాసనసభ ఆమోదించినది.

తాతాలో కోమోటివ్ కంపెనీ [లెల్కో] నష్టాలను లాభంతో ప్రభుత్వం ఎప్పుడయినా అమ్మవచ్చునన్నీ ఆర్థికమంత్రి అన్నారు. అందులో ప్రభుత్వానికి 26,700 సాధారణ షేర్లున్నవి— రు-9,22,700 ఖర్చుతో మరో 9.277 షేర్లుతీసుకోవాలనే ప్రతిపాదన ఉన్నది.

అంతకుముందు ప్రతిపక్ష నాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య బిల్లుపై ప్రసంగిస్తూ బయటి పరిశ్రమలలోకంటె రాష్ట్రంలోని పరిశ్రమలకే ప్రభుత్వం ఎక్కువ మొత్తాన్ని పెట్టుబడిపెట్టాలని కోరారు. లెల్కో షేర్లలాభం ఉన్నప్పుడు అమ్మివేసి ఆ డబ్బును రాష్ట్రంలోని పరిశ్రమల అభివృద్ధికి వినియోగించాలన్నారు గోదావరినదిపై పోచంపాడు ప్రాజక్టు తొలిదశను కేంద్రంచే మంజూరి చేయించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు— ప్రథమదశకు రు- 14కోట్లు ఖర్చవుతుంది- దానిని ద్వితీయ ప్రణాళికలోనే చేర్చాలి- దానివలన 4 లక్షల ఎకరాలభూమికి ప్రయోజనం ఉంటుంది—

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య [స్వ] పే కమిటీ నివేదికను పూర్తిగా ఆమోదించినందుకు ప్రభుత్వాన్ని అభినందించారు— ఈ కమిటీ సిఫార్సుల అమలుకుగాను అదనపు పన్నుల్ని వేయరాదని ఆయన కోరారు.

రు- 22 కోట్లు తుంగభద్ర ఎగువ కాలవ ప్రాజక్టుకు ప్లానింగు కమీషన్

సంయుక్త మహారాష్ట్రకై పార్లమెంటు ముందు ప్రదర్శనలు

బొంబాయి మేయర్ నాయకత్వాన 15 వందల మంది వాలంటీర్లచే

న్యూఢిల్లీ, డిసెం 18

బొంబాయి కమ్యూనిస్టు మేయర్ ఎస్. మిరాజ్‌కర్ నాయకత్వంలో నేడు పార్లమెంటు భవనం ముందు సంయుక్త మహారాష్ట్ర సమితి వాలంటీర్లు 15 వందల మంది ప్రదర్శనల జరిపారు. ప్రస్తుత బొంబాయి రాష్ట్రాన్ని మహారాష్ట్ర గుజరాత్ రాష్ట్రాలుగా విభాగించాలని మైసూర్‌లోగల బెల్గాం కార్వార్ ప్రాంతాల బొంబాయి రాష్ట్రంలో చేర్చాలని కోరారు.

పార్లమెంటు మెయిన్ గేటువద్ద ఈ ప్రదర్శకుల పోలీసులు అటకాయించారు. ప్రదర్శకులు బొంబాయి నగరంతోసహా మహారాష్ట్రం కావాలని, బొంబాయి, మైసూర్ సరిహద్దుపై పటాస్కర్ అవార్డును అమలు జరుపాలని నినాదాలు చేశారు. ఢిల్లీలోని హిందూసభ భవనంనుండి ప్రారంభమైన ఈ ప్రదర్శకుల ఊరేగింపుకు బొంబాయి మేయర్ మిరాజ్‌కర్ నాయకత్వం వహించారు. బొంబాయి మున్సిపల్ కార్పొరేటర్లు 50 మంది ఇందు పాల్గొన్నారు. వీరంతా పోలీసులు అటకాయించడంవల్ల మెయిన్ రోడ్డుపై కూర్చున్నారు- వీరిలో ముఖ్యులు ఎస్. ఎమ్ జోషి, టి.ఆర్. నార్వాసే, పి కె. అత్రే, వి. జి దేశపాండే.

ఈ ప్రదర్శనలకు ముందు కమ్యూనిస్టు నాయకుడు ఎస్. ఎ. డాంగే రాజ్యసభలో కమ్యూనిస్టు గ్రూపు నాయకుడు భూపేశ్ గుప్త సంయుక్త మహారాష్ట్ర ప్రదర్శకుల సమావేశంలో ప్రసంగించారు.

.....

ఇద్దరిమృతి

బొంబాయి, డిసెం 18

ఇక్కడ నేటి ఉదయం సెంట్రల్ రైల్వే మంటింగ్ యార్డ్సులో జరిగిన ప్రమాదంలో ఇద్దరు మరణించారు. మరో ఇద్దరికి తీవ్రమైన గాయాలు తగిలినవి.

.....

దక్షిణభారత హిందీ ప్రచార సభ ఆంధ్రవారి సాంస్కృతిక శాఖవే నాటికల ప్రదర్శనములు 21వతేదీ ఆదివారము సాయంత్రము 6—30 గంటలకు ఆంధ్ర యువతీ మండలి హాలులో ఏర్పాటయ్యాయి. శ్రీ డాక్టర్ పట్టాభి సీతారామయ్య, "పద్మశ్రీ" స్థానం నరసింహారావు శ్రీ ఆర్. ఎం. జోషి ప్రసంగిస్తారు. శ్రీ ఇనుకపల్లి దక్షిణామూర్తి వ్రాసిన "కళాకారులు" శ్రీ రాంకుమార వర్మ వ్రాసిన "దస్ మినిట్" నాటికలు కుమారి గిడుగు విశాలాక్షి భరతనాట్యం శ్రీ యం. మహాబూబు, శ్రీ సి. హెచ్-వి. సుబ్రహ్మణ్యంగి తావలపర్పాటయ్యాయి. "కళాకారులు" శ్రీ వివిల్, శ్రీ ఆర్. వినాయకరావు. శ్రీ అ. రామారావు శ్రీ వై లక్ష్మయ్య, శ్రీ అ కృష్ణమూర్తి, శ్రీ కె. మహేశ్వరరావు, శ్రీ పి. సీ రామారావు, శ్రీ పి. సుబ్బారావు. శ్రీ శర్మలు నిర్వహణ: శ్రీ జి. రామమూర్తి. శ్రీ మో. వెంకటేశ్వరరావు.

పేకమిటీ సిఫారసులు అసంతృప్తికరం

వేతనాలలో నామమాత్రపు హెచ్చింపుతో పనిగంటలు పెంచబడుతున్నవని ఎన్. జి. ఓల సంఘ కార్యదర్శి ప్రకటన

హైదరాబాద్, డిసెం 18

ఆంధ్రప్రదేశ్ నాన్‌గజిటెడ్ ఉద్యోగుల సంఘం పేకమిటీ సిఫారసులపై నేడు తన అసంతృప్తిని వ్యక్తం చేసినది. ప్రభుత్వం ఈ సిఫారసుల దృష్ట్యా వేతనాలలో చేయబోయే మార్పులవల్ల ఎవరికీ ఎక్కువ లాభం కలుగుటలేదని క్యాన్‌లు లోవర్ డివిజన్ క్లర్కులను రెండు నుండి మూడురూపాయలకన్నా వేతనాలలో ఎక్కువ హెచ్చింపు లభించడం లేదని ఈ సంఘ ప్రధాన కార్యదర్శి ప్రకటించారు.

"ప్రభుత్వం వేతనాలలో చేస్తున్న కొద్దిపాటి హెచ్చింపు కేవలం నామమాత్రమైనది. ప్రస్తుత పరిస్థితుల్లో తగినదికాదు. వేతనాలలో చేయబోయే మార్పులవల్ల రు.46కోట్లవరకు ప్రభుత్వ ఖజానాపై భారం పడగలదని చెప్పబడుచున్నది. కాని ఇంత మొత్తం మూడులక్షల ఉద్యోగులపై పంచినతలా రు. 10 హెచ్చింపు సంభవం కాగలదు. ఇప్పుడు రూపొందింపబడుచున్న స్కేళ్లలో సూచింపబడే ఇంక్రిమెంట్లను పూర్తిగా ఉద్యోగి తన జీవితంలో అందుకొనడం సాధ్యంకాదు కరువుభత్యపు రేట్లు పెరిగిన జీవన వ్యయానికి సరిపడునవిగా లేవు ప్రస్తుత నగర అలవెన్సు ఇంటిఅద్దె అలవెన్సుల తొలగింపు ఏమాత్రం సమంజసంగా లేదు. వెయిటేజ్‌కై సూచింపబడిన ఫార్మూలా అసమంజసంగాను ఉద్యోగులమ ఎదుగూ బొదుగూ లేకుండా యథాస్థితిలో ఉంచేదిగా ఉన్నది." వేతనాలలో తగిన హెచ్చింపు చేయకుండా పని గంటల పెంచడం కేవలం అసమంజసమని కార్యదర్శి తమ ప్రకటనలో పేర్కొన్నారు.

కొత్త స్కేలులో జూనియర్‌లు సీనియర్‌లు కొత్తగా ఉద్యోగంలో చేరేవారు ఒకే వేతనాన్ని పొందేలా వెయిటేజి సూత్రాలలో అవకతవకలు కలవు కావున ప్రభుత్వం వీనిని పునః పరిశీలించగలదని ఈసంఘ కార్యదర్శి ఆశించారు. ప్రభుత్వం ఇంటిఅద్దె అలవెన్సును నగర అలవెన్సును పునరుద్ధరించి వెయిటేజి సూత్రాల సవరించినది ప్రభుత్వోద్యోగుల అవసరాలు ఆశలు ఏమాత్రం పూర్తికాబోవు అని వివరించారు.

బెంగ్లూర్ హత్య కేసు నేరస్తుల ఉరితీత

బెంగ్లూర్, డిసెం 18

బెంగ్లూర్ హత్య కేసులో మరణశిక్ష విధింపబడిన కృష్ణస్ మునిస్వామి గోవిందరెడ్డి నేటి ఉదయం సెంట్రల్ జైలులో ఉరి తీయబడినారు.

బెంగ్లూర్ 1956 జనవరి 5వ తేదీన అడ్వొకేట్ బెల్లూర్ శ్రీనివాసఅయ్యర్ గారితో సహా ఇద్దరు పిల్లలు మరో ముగ్గురు హత్య చేయబడినారు. ఒక జాతీక తీవ్రంగా గాయపరచబడినది. ఈ కేసు సందర్భంగా పైముగ్గురికి సెషన్స్ జడ్జి విధించిన మరణ దండనను హైకోర్టు ధృవపరచినది.

రిజిస్ట్రేషన్ శాఖలో అవినీతి

నిర్మూలనకు తగుచర్యలు తీసుకొనబడుచున్నాయని రెవెన్యూ మంత్రి

హైదరాబాద్, డిసెంబరు 18

ఇనస్పెక్టర్ జనరల్ ఆఫ్ రిజిస్ట్రేషన్ కొన్నిపత్రాల రిజిస్టరు చేయించుకొనడానికి ఒక సబ్ రిజిస్ట్రారు కార్యాలయానికి వెళ్ళగా ఆ సబ్ రిజిస్ట్రార్ ఈ అధికారిని ఎరుగనందున లంచం అడిగాడని అవినీతి చర్యలకు పాల్పడే అతను మరోఆరుగురిని సస్పెండ్ చేయడమైనదని రాష్ట్ర శాసన సభలో రెవెన్యూ మంత్రి కళా వెంకటరావు ఇండియన్ స్టాంప్స్ ఆక్టువిస్తరణబిల్లుపై జరిగినచర్చసందర్భంగా వెల్లడిచేశారు. ఇది తెలంగాణాలో అమలులో గల హైద్రాబాదు స్టాంపుల చట్టము స్థానే ప్రతిపాదింపబడినది. ఈశాఖలో అవినీతి కలదని శ్రీ వెంకటరావు అంగీకరిస్తూ ప్రభుత్వం దానిని నిర్మూలించుటకు తగు చర్యలు తీసుకొంటున్నదని వివరించారు. ఈబిల్లుద్వారా ప్రభుత్వానికి దాదాపు రు 5 లక్షల అదనపు ఆదాయం రానున్నది.

కమ్యూనిస్టు పార్టీసభ్యులు తదితరులు ప్రతిపాదించిన సవరణల తోసివేసినమీదట సభచే ఈబిల్లు ఆమోదింపబడినది.

రాష్ట్ర శాసన మండలిలో గూడా రాష్ట్ర హోంమంత్రి కె.వి. రంగారెడ్డి పే కమిటీ సిఫారసులపై ప్రభుత్వ నిర్ణయాల గూర్చి ఇట్టి ప్రకటనే చేశారు.

తుంగభద్ర ఎగువకాల్వ ప్రథమ దశా నిర్మాణం

కేంద్రంచే 13 కోట్ల మంజూరీ

హైదరాబాదు, డిసెం 18

తుంగభద్ర ఎగువ కాల్వ ప్రథమ దశా నిర్మాణం పూర్తి కావడానికి కేంద్రం 13 కోట్లు మంజూరు చేసినట్లు నిన్న శాసన సభలో సప్లిమెంటరీ డిమాండ్లపై చర్చ సందర్భంగా ముఖ్య మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి తెలియజేశారు.

మొత్తం పథకమంతా ఒకేసారి పూర్తి చేయబడినా రెండు దశల్లో పూర్తి అయినా అసలు ఆమోదించవలసిన ఆవశ్యకతను గురించి రాష్ట్ర ప్లానింగ్ ఆర్థికమంత్రులు కేంద్ర ప్రభుత్వానికి ప్లానింగ్ కమీషన్‌కు నచ్చజెప్పారని కూడా ఆయన ప్రకటించారు.

ఆర్థికపు టిబ్బందులవల్ల రెండు దశలుగా స్కీమును అమలు జరిపేందుకు కేంద్రం అంగీకరించినట్లు ముఖ్య మంత్రి అన్నారు.

నాగార్జున సాగర్ విషయంలో దశల వారీ పనిలేదనీ 80 కోట్లు కేంద్రం కేటాయించిందనీ అనుకున్న మేరకు పని అయిపోతుందనీ ముఖ్య మంత్రి పేర్కొన్నారు.

మళ్ళీ సరిహద్దులో పాక్ దళాల కాల్పులు

షిల్లాంగ్, డిసెంబరు 18

నిన్న మధ్యాహ్నం ఖాసి-జైంటియా కొండలలో షిల్లాంగ్ సబ్ డివిజన్ ప్రాంతంలోని భోలాబేటవద్ద పాకిస్తాన్ దళాలు భారత భూభాగంపై మళ్ళీ కాల్పులు సాగించినవని నిన్నరాత్రి యిక్కడకు చేరిన అధికార సమాచారంవలన తెలుస్తున్నది.

ఈ కాల్పులు ఉభయ డిప్యూటీకమీషనర్లు చేసుకొన్న యుద్ధవిరమణ ఒప్పందానికి విరుద్ధమైనవి.

అస్సాం ప్రభుత్వం యీ కాల్పుల పట్ల తమ తీవ్ర ఆక్షేపణను తెలియజేసింది వెంటనే కాల్పుల విరమణకు ఉత్తర్వుచేసి, దోషుల్ని శిక్షించవలసిందిగా తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వానికి అస్సాం ప్రభుత్వం తెలియజేసింది.

ప్రణాళికలోని లోటును పూరించే మార్గాలు

పొదుపు, ఋణసేకరణ,

అదనపు పన్నులు అని శ్రీనందా

న్యూఢిల్లీ, డిసెంబరు 18

ప్లానింగ్ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ స్థాయీ సంఘ సమావేశంలో ముచ్చటిస్తూ పొదుపు, ప్రజాఋణసేకరణ, అదనపు పన్నుల ద్వారా రు. 280 కోట్ల వరకూగల లోటును పూరించవలసి ఉన్నదన్నారు.

పొదుపు ఉద్యమంలో భాగంగా భవననిర్మాణ కార్యక్రమాలు తగ్గించబడుతాయని ఆయనన్నారు.

మొత్తం ప్రణాళికా ఖర్చు రు. 4500 కోట్లలో కోత ఏమీ ఉండదని శీయనన్నారు.

తిండి గింజల ధరలు పెరిగకుండా నిరోధించాలని ఆయనన్నారు.

చర్చలో పాల్గొన్న శ్రీ హెచ్. సి. దాసప్ప, టి. ఎస్. అవినాశిలింగం చెట్టియార్, ఎల్. కొటోకి, శ్రీమతి సావిత్రీ నిగం తృతీయ ప్రణాళికను రూపొందించే దశలో కూడ ప్రజల సహకారాన్ని, సలహాలను తీసుకోవాలన్నారు.

తృతీయ ప్రణాళిక సాధారణవిధానాలను పరిశీలించడానికి సహజ సంపదలు, ప్రణాళిక అమలు వేతనాలు, ఆదాయం మున్నగు వాటికి నాలుగు ఉప సంఘాల్ని నియమించినది.

త్వరలో యీఉపసంఘాలు ఆయా అంశాలపై నివేదికలనుసమర్పిస్తాయి.

దేవికోలం ఉపఎన్నిక: కమ్యూనిస్టుపార్టీచే లక్షలధనం వ్యయం

హైదరాబాద్, డిసెం 18

ఎన్నికల ప్రచారంలో కేరళ కమ్యూనిస్టు మంత్రులవలె కాంగ్రెసు మంత్రులు దొడ్డిదారి పద్ధతిని అనుసరించబోరని నిన్న శాసనసభలో ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అన్నారు.

ఒక ప్రతిపక్ష సభ్యుని విమర్శకు జవాబిస్తూ ఆయన దేవికోలం ఉపఎన్నికలో కేరళ మంత్రులు ప్రచారానికి పోనిమాట నిజమే కావచ్చుగాని కేరళ కమ్యూనిస్టుపార్టీ ఆ నియోజకవర్గంలో లక్షలు వెచ్చించిందని తెలిసిందని దానికిప్పుడు ఋజువు చెప్పజాలకపోయినా కాంగ్రెసు మంత్రులు ఇలా దొడ్డిదారి పద్ధతి అనుసరించరని అన్నారు.

విళంబి సం॥ మార్గశిర శు॥ నవమి
రా 9-3 ఉభా ఉ 10-19
రా వ 11-52 మొ: 1-40 వరకు
(శాలివాహన శకము: 28-9-1880)
1958 డిసెంబర్ 19 శుక్రవారము.

త్రిశరణాలు

"ఒకవ్యక్తియెడలనుండు గౌరవము పదిమందికి వ్యాపించవలె. ఇట్లుసంఘమునెడల ప్రేమ యేర్పడక పోయినచో పరస్పర వైమనస్యములు, కలహములు ప్రారంభమగును. వ్యక్తి శరణతతొలగి సంఘ శరణత రావలె. తరువాత సిద్ధాంత శరణతరావలె."

-- వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1958 డిసెంబర్ 19

శుక్ర వారము

శాసనసభ్యుల వేతనాలు

శాసన సభ్యులకు ప్రస్తుతము యిచ్చుచున్న వేతనాలు తగినంతగా లేవనియు, వీనిని హెచ్చించవలసిన ఆవశ్యకత కలదనియు, యీ మధ్య శాసన సభలో కొందరు ప్రకటించియున్నారు. ప్రస్తుతము ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యులకు యిచ్చుచున్న వేతనాలు మిక్కిలి తక్కువగా యున్నవనియే చెప్పవలెను. పూర్వము హైదరాబాదు రాష్ట్రమున శాసనసభ్యులకు యిచ్చుచుండిన వేతనములకన్న యీ వేతనాలు తక్కువగా నున్నవి. కనీసము పూర్వపు హైదరాబాదు రాష్ట్రములో శాసన సభ్యులకు యిచ్చుచుండిన వేతనముతో సమానమైన వేతనమునైనను ఆంధ్రప్రదేశ్ శాసన సభ్యులకు యిచ్చుటబాగుండగలదు.

ఈసందర్భమున ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఒక ప్రకటనగావించుచు ఆర్థిక మంత్రిగారు యీ విషయమై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నియమించిన కమిటిని గూర్చిన వివరాలు తెలిపియున్నారు. ఈ కమిటి యీ సమస్యనుగూర్చి సమగ్ర పరిశీలన గావించి, తిరిగి బడ్జెటు సమావేశము వరకు ఒక నివేదికను సమర్పించగలదని ఆశించవచ్చును. ఈనివేదిక ఫలితముగా, ఒక సంతృప్తికరమైన యేర్పాటు జరుగగలదని ఆశించుచున్నాము.

శాసనసభ్యులు సంవత్సరానికి ఆరునెలలు హైదరాబాదు నగరములో నుండవలసిన వారగుచున్నారు. మిగిలిన ఆరునెలలలో వారు తమ నియోజక వర్గాలలో పర్యటనాది బాధ్యతలను నిర్వహించవలసి యుండును. సాధారణముగా శాసనసభ్యులు తమ కుటుంబాలను హైదరాబాదు నగరములోనుంచుట జరుగుచున్నది. పిల్లల విద్య మొదలైన సౌకర్యాల కొరకు హైదరాబాదులో ఒక సంసారము, నియోజక వర్గాలలో మరొక సంసారము అని వార్య మగుచున్నది. అందుచేత శాసనసభ్యులు కొంత వ్యయ ప్రయాసములకు గురియగుట సంభవించుచున్నది. ఈ దృక్పథముతో ఆలోచించినప్పుడు, శాసనసభ్యుల వేతనాలలో కొంత హెచ్చింపు చేయవలసిన ఆవశ్యకత వెల్లడియగుచున్నది.

.....

రాష్ట్రములో సాంఘిక ఆర్థిక సర్వే

ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో ఆర్థికమంత్రిగారు చేసిన ఒకానొక ప్రకటన ప్రకారము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము రాష్ట్రములో సాంఘిక, ఆర్థిక సర్వేను నిర్వహించుటకు నిశ్చయించినదని తెలియుచున్నది. రాష్ట్ర ప్రభుత్వము గావించిన యీనిర్ణయము సరియైనదని చెప్పవచ్చును. ఆంధ్రప్రదేశ్ యేర్పడిన తరువాత రాష్ట్రప్రజల ఆర్థిక సాంఘిక పరిస్థితులను గూర్చిన ఒకసమగ్ర పరిశీలన జరుపవలసిన ఆవశ్యకత యెంతయో కలదు. ఈ సర్వే యేపద్ధతుల ప్రకారము జరుగగలదో, యెప్పుడుప్రారంభము కాగలదో, మొదలైన అంశాలకు సంబంధించిన వివరాలనుగూర్చి మంత్రిగారు యేమియును తెలియజేయలేదు. ఈ సర్వే మొత్తము రాష్ట్రములో జరుగగలదో, లేక కొన్ని ప్రాంతాలయందు మాత్రమే జరుగగలదో మంత్రిగారు తెలియజేయలేదు. ఈ విషయమై ప్రభుత్వము ఒక ప్రణాళికను సిద్ధము చేసినట్లు కానరాదు. ఈ ప్రణాళిక సిద్ధమై, యీపని చురుకుగా జరుగవలసిన ఆవశ్యకత కలదు.

.....

శ్రీ ఎన్. సత్యనారాయణ రెడ్డి

హైదరాబాదు, డిసెంబరు 18

హైద్రాబాదు సర్కిల్ పోస్టుమెన్ మరియు నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘ అధ్యక్షునిగా ఎన్. సత్యనారాయణరెడ్డి ఎన్నికయినారు. యూనియన్ వార్షిక సమావేశానికి దీనికి అనుబంధంగాగల 19 సంఘాల ప్రతినిధులు 60 మంది హాజరయినారు. ఉపాధ్యక్షులుగా మీర్ అస్గర్ అలి ఎమ్. ఎ. రహమాన్ కార్యదర్శిగా ఆదినారాయణ ఎన్నికయినారు.

"వ్యావహారిక భాషను విశ్వవిద్యాలయాలు గుర్తించాలి"

ఆంధ్రకళామండలి కవితాగోష్ఠిలో శ్రీ శ్రీ వినతి

మదరాసు, డిసెంబరు 18

ఆంధ్రకళామండలి[సదరన్ రైల్వే, మద్రాసు] ఆధ్వర్యమున శ్రీజాషువా అధ్యక్షతను యీనెల 12 న సదరన్ రైల్వే కాంటీను హాలులో కవితాగోష్ఠి జరిగింది. కళామండలి కార్యదర్శి శ్రీ బి. గోపాలరావు స్వాగతమిచ్చారు.

ప్రారంభంలో శ్రీ పడాల రామారావు మాట్లాడుతూ, యిటీవలనే "నీ కవిని బతికించుకోవాలిరా! నీవు మనిషనిపించుకోవాలిరా!" అనివుద్బోధించి, కాలధర్మం నొందిన స్వర్గీయ "తెన్నేటి సూరి", 'తెనాలిరామకృష్ణ' లాంటి బాక్సాఫీసు విశ్రాంతులకు రచన సాగించి కడకు తిండిలేక దిక్కులేక తేనాంపేట నడిరోడ్డుపైనే చనిపోయిన కవి స్వర్గీయ సీతారామశాస్త్రి గార్ల అకాల మరణాలకు గాఢ సంతాపం ప్రకటించారు. సభవారు ఒక నిముషం మౌన ప్రార్థనచేశారు. తెలుగుదేశం నూతన కవితా రీతులకై తహతహలాడుతున్న సమయంలో ఆతృష్ణను తీర్చడానికై చేదుమాత్రలను మింగించుచూస్తున్నకొన్ని సాహిత్యప్రతికల ధోరణులను శ్రీ పడాల పేర్కొని వాడుకభాషలో నియమము లేదనీ, ఆధునిక ఛందస్సునందు పసలేదని ఏనాడో పరాస్తం చేయబడిన వాదనలను వెలుగులోకి తెస్తున్న ఒకపత్రికను [జయంతి] విమర్శించారు; తాము రచిస్తున్న "భారతగీతి" అను బృహత్కావ్యంనుండి కొన్ని గేయాలనూ, గీతాలనూ వినిపించారు.

అనంతరం శ్రీ శ్రీ ప్రసంగిస్తూ "ఋజువట్టిపోయిన పాత వాదనలను ఇక యీనవయుగంలో లేవనెత్త సాహసించడం, గడియారం ముల్లును వెనక్కు త్రిప్పడంలాంటిదనీ వ్యావహారిక భాషకు సమగ్రమైన వ్యాకరణం లేకపోవడం అభాషదోషంకాదు, అది వైయాకరణుల దోషమనీ నేడు రేడియోలూ, సినిమాలూ, పత్రికలూ, నవలలూ, సమస్తం వ్యావహారికాన్నే అనుసరిస్తుండగా విశ్వవిద్యాలయాలు, తమ గొడుగుక్రిందనే కూర్చొనుట భావ్యంకాదనీ వెంటనే విశ్వవిద్యాలయాలు కూడా వ్యావహారికాన్ని గుర్తించి దానిని పోషించాలనీ విజ్ఞప్తి చేశారు".

తిక్కనే ఆదికవి

ఇక కవితంటారా? కవితలో రెండు రకాలు. ఒకటి-పాటతోకూడుకొన్నది రెండవది-వచనంతో కూడుకున్నది. మొదటిది-పెద్దకవితలో కనబడుతుంది. కాని తిక్కన కవిత్వములో వచనంతో కూడుకున్న కవిత కనబడుతుంది. అందుకే అది ప్రజల హృదయాలకు సూటిగా చేరుకుంటుంది. నా వుద్దేశంలో తిక్కనే ఆదికవి అలాసూటిగా చెప్పగలిగిన వచన వితమల్నీ వేమనలోనే మనకు సాక్షాత్కరిస్తుంది. సామాన్య మానవునికి పట్టగలిగినదే కవిత్వం అన్నారు. వేమన తరువాత శ్రీ గురుజాడనే తీసుకోవాలంటూ శ్రీ శ్రీ ఒకప్పుడు చెల్లపిల్లవారు ఒకటి అన్నట్టు నాకు జ్ఞాపకం. 'నాకు పద్యం చూడగానే కంఠస్తం కాగలిగినదే మంచి పద్యంకింద లెక్క.' మా గురువుగారు కృష్ణమూర్తి శాస్త్రిగారు వేనకు వేలు విద్యాలతో శ్రీకృష్ణ భారతం రాశారు. అందులో ఏ ఒక్క పద్యమూ నాకంఠస్తం కాలేదు! అని దీనినిబట్టి ఎన్ని వేలపద్యాలు వ్రాసినా ప్రజలకు పట్టనప్పుడు అది వేదమైతే ఎవరికొచ్చావాలి? మహాపురాణమైతే ఎవరికొచ్చావాలి? అన్నారు.

తదుపరి శ్రీ పందిరి మల్లికార్జునరావు, శ్రీ జలగం సుబ్రహ్మణ్యం నాయుడు ప్రసంగించారు.

హృదయ స్పందన కావించేదే కవిత

ఆఖరున శ్రీ జాషువా "పూర్వం కవిత్వం పాండిత్య ప్రకర్షకోసం రాజులను సంతోషపరచడంకోసం వ్రాసేవారు. ఆనాడు పండితులు బహిరంగంగా చెప్పారు. ప్రియురాలు, పంచభక్ష్యాలూ, తూగుటూయెల, రాయసకాడులేకుండా పద్యాలు ఎలా వ్రాయగలమని? అవన్నీ వుండే ఆనాడు వ్రాశారు. యీనాడు అవన్నీ యేమీ లేనివారు ఎంతోమంది వున్నారు, వీరేనేడు రాస్తున్నారు. ఆనాడు వారి కవిత్వం గంగానదిలా తిన్నగా ప్రవహించి, తిన్నగా సముద్రంలోకలిసేది, రాజులకు చేరినట్లు. కాని నేడుఅగంగా నదిని అడ్డుకొట్టి కాలువలద్వారా మళ్ళించి నవకవులు బీడు భూములను సస్యశ్యామలం చేస్తున్నారు. అనగా కవిత ప్రజావినియోగానికి వచ్చింది అలా వచ్చినప్పుడే కవితకు సార్థకత యీకవితలోకూడ మానవ హృదయ స్పందన గావించే కవితకునేను ప్రథమ స్థానమిస్తాను" అన్నారు.

ఆంధ్రకళా మండలి సహాయ కార్యదర్శి శ్రీ వి. రాధాకృష్ణయ్య ఆంధ్రకళామండలి చరిత్రను కార్యకలాపాలను కవులకు పరిచయం చేశారు. (ఒ.వి)

రాష్ట్రంలో సాంఘిక ఆర్థిక సర్వే

జరుపడానికి రాష్ట్రప్రభుత్వం నిర్ణయించినదని ఆర్థికమంత్రి వెల్లడి

హైదరాబాదు, డిసెం 17

రాష్ట్రంలో సాంఘిక, ఆర్థిక సర్వేజరపడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించినదని ఆర్థిక మంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి నేడు రాష్ట్రశాసన సభలో ప్రకటించారు.

1958-59 సంవత్సరానికి కాసుప్రతిపాదించిన రు. 36,46,100 సప్లిమెంటరీ డిమాండ్లకువచ్చిన కోత తీర్మానాలకు సమాధానమిస్తూ ఆసర్వే మొత్తం రాష్ట్రమంతా జరుగుతుందో లేక కొన్ని నిర్ణీత ప్రాంతాలలో విస్తృతంగాజరుగుతుందో త్వరలోనే ప్రభుత్వం ప్రకటిస్తుందని మంత్రి అన్నారు.

మద్రాసులోనికింగ్ ఇన్‌స్టిట్యూట్ ప్రాతిపదికపై రు. 24 లక్షల ఖర్చుతో ప్రివెంటివ్ మెడిసిన్ మరియు ప్రజారోగ్య లేబరేటరీ హైదరాబాదు ఇన్‌స్టిట్యూట్‌ను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం సంకల్పించినదని ఆయనప్రకటించారు. ఈ సంస్థను అలా అభివృద్ధి పరిస్తే అది వేక్సీన్లు, సీరంల విషయమై మొత్తం ఆంధ్రప్రదేశ్ అవసరాలను పూర్తిగా తీర్చగలదన్నారు. అది యిప్పుడు తెలంగాణ ప్రాంతానికే ఉపయోగపడుతున్నది ఆంధ్రప్రాంతానికి యింకా కింగ్ ఇన్‌స్టిట్యూట్ యే ఆమందుల్ని సరఫరా చేస్తున్నది.

గూడూరి ప్రాజక్టు

శ్రీకాకుళం జిల్లాలో ఆంధ్రఒరిస్సా సరిహద్దులో వంశధారనదిపై గూడూరి ప్రాజక్టు విషయమైదర్యాప్తు పూర్తయిందనీ, అంచనాలు తయారవుతున్నవనీ మంత్రివెల్లడించారు. వంశధారనదిపై ప్రాజక్టు నిర్మాణానికి అనేక సంవత్సరాలుగా ప్రభుత్వంకృషి చేస్తున్నా ఒరిస్సా ప్రభుత్వం కలసిరానందున యింతవరకూఆప్రయత్నంఫలించలేదని ఆయనన్నారు.

ప్రతిపాదించబడిన 284 కోత తీర్మానాలనూ తిరస్కరించి సభడిమాండ్లను ఆమోదించినది- ప్రతిపక్షం కోత తీర్మానాలపై ఓటింగ్‌ను కోరింది- అన్నీ పెద్దమెజారిటీతో తిరస్కరించబడినవి- తెలుగును అధికార భాషగా పరిపాలనలో అధికార భాషగా పరిపాలనపెట్టడంలో ప్రభుత్వం విఫలమైనందువలన ఏర్పడిన పరిస్థితిని చర్చించాలని ఒక కోత తీర్మానంలో సూచించబడింది-

.....

నల్గొండ బ్లాకులో గ్రామ సహాయకులకు శిక్షణ

నల్లగొండ, డిసెం 18

నల్గొండ బ్లాకులోని కూలపాడు గ్రామంలో నిర్వహించబడిన గ్రామ సహాయక కేంద్రంలో 50 మంది సహాయకులకు శిక్షణ యివ్వబడింది.

శిక్షణను పొందినవారు శ్రమదానం చేశారు. వ్యవసాయ పద్ధతుల అభివృద్ధిపై ఒకఫిల్ము ప్రదర్శనం జరిగింది యూత్స్ క్లబ్ వారు అభివృద్ధి కార్యకలాపాలపై ఒక నాటకాన్ని ప్రదర్శించారు. గ్రామీణ ప్రదర్శనం కూడ ఒకటి జరిగింది.

కలక్టర్ శ్రీ శ్రావణ కుమార్, బి.డి.ఓ. తదితరులతోబాటు రుచ్రా

బొగోటాలో అగ్ని ప్రమాదం: వంద మంది మృతి

బొగోటా, డిసెం 18

గతరాత్రి బొగోటా నగర మధ్యంలోగల ఒక కూడలి ప్రాంతమైనచోట ఒక స్టోరులో అగ్ని ప్రమాదం సంభవించి వ్యాప్తిచెందిన సందర్భంగావంద మంది చనిపోయారు. మరో 10 మంది గాయాలతో బాధపడుతున్నారు.

ఈ అగ్ని ప్రమాదంలో చనిపోయినవారు అధికంగామహిళలేనని బొగోటా మేయర్ కార్యాలయం ప్రకటించింది. ఒక బల్బుపగిలి అక్కడి క్రిస్టమస్ వినోదోత్సవపు ఏర్పాట్లన్నింటినీ ధ్వంసమొనర్చినందున యీ ప్రమాదం సంభవించిందట.

యువరాజా కరణ్ సింగ్‌కు పూరీలో పౌర సన్మానం

పూరీ, డిసెం 18

'మహోన్నత దేశమైన భారత దేశంలో జమ్ము-కాశ్మీర్ రాష్ట్రం ఒక భాగమే. దాన్ని ఎవ్వరూవిడదీయజాలరు' అని కాశ్మీర్ సదరేరియాన్ యువరాజా కరణ్ సింగ్ నిన్న పూరీ మున్సిపాల్టీ పౌర సన్మానసభలో మాట్లాడుతూ ప్రకటించారు

ఆయన బాలలనుద్దేశించి కూడా మాట్లాడుతూ దేశభవిష్యదున్నతికి కష్టపడి పనిచేయాలనీ కాశ్మీర్ సోదరులనుండి ఒకస్నేహ బాలురకై ప్రేమ సందేశాన్ని తీసుకువచ్చాననీఅన్నారు.

శ్రీ కరణ్ సింగ్‌కు పూరీ జగన్నాథ స్వామి చిత్రపటం, జగన్నాథాలయ శిల్పఖండం బహూకరింపబడ్డాయి

.....

నకిలీ ఎక్స్‌ప్రెస్ బీడీలు అమ్మినందుకు శిక్ష

హైదరాబాద్, డిసెంబరు 18

నగర క్రిమినల్ కోర్టు [డివిజన్ నం. 8] సిటీ మేజస్ట్రేట్ చాదర్‌ఘాట్‌లోగల ఒక దుకాణం యజమాని మహమ్మద్ బషీర్, మరో దుకాణదారు శ్రీరాములు అను వారికి చెరి వందరూపాయలు జరిమానా లేదా రెండునెలల జైలుశిక్ష విధించారు. వీరు దొంగతనంగా తయారు చేయబడిన ఎక్స్‌ప్రెస్ బీడీలు అమ్మినందుకు శిక్షింపబడ్డారు.

.....

హోంమంత్రి శ్రీ కె. విరంగారెడ్డి డిసెంబర్ 28 తేదీ మధ్యాహ్నం సంగారెడ్డివెళ్ళి అదేరాత్రి తిరిగి వస్తారు. డిసెంబర్ 26 ఉదయం విశారాబాద్ తాలూకా కుంకుంట్ల గ్రామం వెళ్ళివస్తారు. 27 వ తేదీన హనుమకొండవెళ్ళి ఆ మరునాడు వస్తారు.

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు:

దేశీయవైద్య విధానం అభివృద్ధి

వచ్చే సంవత్సరానికి రు. 2.50 లక్షల ఖర్చుతో పథకాలు మంజూరయినవని ముఖ్యమంత్రి

హైదరాబాద్, డిసెం 18

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు రాష్ట్ర శాసన సభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ భారత ప్రభుత్వ వ్యవస్థ, విభజన పద్ధతులపై రాష్ట్రానికి అప్పుడప్పుడు నివేదికలు వస్తున్నవనీ వాటిలోని సిఫార్సుల ప్రకారం ప్రభుత్వ పనిని సత్వరంగా అయేటట్లు చూడుమని రాష్ట్ర ఉద్యోగులకు ఉత్తర్వులు చేస్తున్నామనీ అన్నారు-

శ్రీ మతి టి. లక్ష్మీకాంతమ్మ (కాం) ప్రశ్నకు జవాబిస్తూ కేసుల్ని త్వరితగతిని తేల్చివేయడానికి గాను పద్ధతిని క్రమపరిచే ప్రశ్నను కొంత కాలంగా ప్రభుత్వం పరిశీలిస్తున్నదన్నారు. పద్ధతిలో మార్పువలన- ముఖ్యంగా ప్రజల విజ్ఞప్తులకు సంబంధించిన- కేసుల్ని త్వరితగతిని పరిష్కరించి వేయడానికి అవకాశం ఉంటుందని ముఖ్యమంత్రి అన్నారు.

ఆఫీసర్లు పూర్తి బాధ్యతను తీసుకొనకపోవడం వలననే యీ విషయంలో జాప్యం జరుగుతుందని అర్థవైజేషన్, మెథడ్స్ విభాగం తన నివేదికలో పేర్కొన్నదా అని ప్రశ్నించగా అవునని ఆయన సమాధానం చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌నుండి కేంద్రంచే ధాన్యసేకరణ

ఆంధ్రప్రదేశ్‌నుండి కేంద్ర ప్రభుత్వం యింతవరకూ 2,69,000 టన్నుల బియ్యం 27,000 ధాన్యాన్ని సేకరించినదని వ్యవసాయమంత్రి తరపునస్థానిక స్వపరిపాలనా మంత్రి శ్రీ సంజీవయ్య ఒక ప్రశ్నకు జవాబిస్తూ తెలియజేశారు.

దేశీయవైద్య విధానం

దేశీయవైద్య విధానాల అభివృద్ధికి వచ్చే ఆర్థిక సంవత్సరంలో రు. 2 లక్షల 50 వేల ఖర్చుతో పథకాలను ప్రభుత్వం మంజూరి చేసిందని ముఖ్యమంత్రి ఒక ప్రశ్నకు జవాబిస్తూ అన్నారు. అందులో రు. 2 లక్షలు ఆయుర్వేద కళాశాలలో శిక్షణ సౌకర్యాల్ని బాగుచేయడానికీ, గత సంవత్సరం దేశీయ వైద్యశాఖ సిఫార్సుచేసిన విధంగా హైదరాబాద్ సమీపంలో నెలకొల్పబడిన హెర్బేరియం అభివృద్ధికి రు. 23 వేలు ఖర్చు చేయబడును.

కంటోన్మెంటులు వస్తువులు

ముఖ్యంగా ప్లానింగ్ శాఖకు కావలసిన కంటోన్మెంటు వస్తువుల్ని కొని పంపడానికి కలకత్తాలో ఒక లయజన్ ఆఫీసర్‌ను నియమించాలని ప్రభుత్వం సంకల్పిస్తున్నట్లు ఆయన శ్రీ వావిలాల ప్రశ్నకు జవాబిస్తూ అన్నారు. అతడు అన్ని శాఖలకూ పనిచేయగలడన్నారు.

బస్ రేట్లు తగ్గించబడవు

ప్రస్తుతం తెలంగాణలోనిబస్ రేట్లను ఆంధ్ర జిల్లాలలోని స్థాయికి తగ్గించే ప్రతిపాదన ఏదీలేదని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రశ్నకు జవాబిస్తూ ముఖ్యమంత్రి అన్నారు.

అదనపు బస్‌లు

1958-59లో హైదరాబాద్ జిల్లాకు 30, నల్లగొండకు 3, ఖమ్మంకు 8, వరంగల్‌కు 7, కరీంనగరుకు 3, ఆదిలాబాద్ 1, నిజామాబాద్ 6, మెదక్‌కు 5, మహబూబ్‌నగరుకు 8 అదనపు బస్‌లను వేయాలని ఆర్-టి-సి నిర్ణయించినదని ముఖ్యమంత్రి అన్నారు.

ఆంధ్ర ప్రాంతంలో 191 గొట్టపు బావుల నిర్మాణానికి 1958 సంవత్సర కాలంలో రు- 3,27,000 కేటాయించబడిందని మంత్రి శ్రీ కాళారెడ్డిప్రశ్నకు జవాబిస్తూ అన్నారు.

ప్లానింగ్ మంత్రి శ్రీ వి.బి. రాజు శ్రీ వెంకట సుబ్బయ్య ప్రశ్నకు జవాబిస్తూ జాతీయవికాస సేవా బ్లాకుల్లో డిప్యూటీ పంచాయత్ ఆఫీసర్లను నియమించాలని ప్రభుత్వం నిర్ణయించినదన్నారు- బ్లాకులకు పంపడానికి 205 గురు ఆఫీసర్లు కావాలి. వీరిపై ఏటా రు. 4,04,178 ఖర్చవుతుంది

4.5లక్షలతో కంచెలమ్మ చెర్వు పునరుద్ధరణ

రాష్ట్ర ప్రభుత్వం మంజూరీ

హైదరాబాదు, డిసెం 18

కడపజిల్లా రాయచోటి తాలూకాలోగల కంచెలమ్మ చెరువును పునరుద్ధరించడానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మంజూరు చేసింది. 600 ఎకరాల లక్షనీటివసతికల్పించే యీ చెరువు పునరుద్ధరణకు 4.5 లక్షలు ఖర్చవుతుంది.

ఈ చెరువునుండి రాయచోటి నగరానికి త్రాగే నీటిసప్లయి కూడా జరుగుతుంది.

ఆంధ్రప్రాంతంలో మద్రాసు రాష్ట్రభాగంగా ఉన్నప్పటినుండి 1950 ఆదిగా శాసనసభ్యుడు శ్రీ వై. ఆదినారాయణరెడ్డి యీ చెరువు విషయమై శ్రద్ధవహించి కృషిచేస్తూ వచ్చారు.

భారత రైతుకు చైనా ఆదర్శం

కేంద్ర ఆహారశాఖామంత్రి శ్రీ పంజాబురావు దేశ్‌ముఖ్ యిటీవలనే చైనా పర్యటించి "అక్కడ చైనా రైతులు పెద్దపెట్టున లోతు దుక్కి దున్నీ, ఒత్తుగానారునాటీ, విపరీతంగా ఎరువులు వాడి ఆహార ధాన్యాల పంటను ఎన్నోరెట్లు అధికంగా పండిస్తున్నారు. ఎకరానికి 2450 బస్తాల వరకు పండించ గల్గుతున్నారు. కావున భారత రైతు చైనా రైతు నుండి అనేకం నేర్చుకోవాల్సి వుంది" అని అంటున్నారు.

ఉక్కు ఉత్పత్తిలో చైనా పద్ధతి

నేడు చైనా అంతటా తయారయ్యే ఉక్కు ఉత్పత్తి కుటీర పరిశ్రమ ప్రాతిపదికపై 3 కోట్ల 60 లక్షల మంది ప్రజలు పాల్గొంటూ చిన్న తరహా ఉక్కు బట్టీలలోనే తయారౌతోంది ఇలాంటి బట్టీలు 10 లక్షలకు పైగా వున్నాయి. మన దేశాన్నుండి ఒక నిపుణుల బృందాన్ని పంపాలని కేంద్ర ప్రభుత్వ ఆలోచన.

చైనాలో లక్షలాది ఎరువుల ఫ్యాక్టరీలు

స్థానికంగా లభ్యమయ్యే అవశేషాలన్నింటినీ వినియోగించి తేలిక రకం పరికరాలన్నింటినీ ఉపయోగిస్తూ సాధ్యమైనంత తక్కువ ఖర్చుతో గ్రామీణ ప్రాంతాలన్నిటా రసాయనిక ఎరువులు తెగుళ్ళను నివారించే మందులు తయారు చేయడానికి చైనా ప్రజలు చిన్న తరహా ఫ్యాక్టరీలను స్థాపించుకుంటున్నారు.

ఈ సంవత్సరానికి 10 లక్షల 70 వేల టన్నుల వరకూ ఉత్పత్తి పెంచాలని చైనా ప్రజల లక్ష్యం.

పై వార్తలన్నీ ఏమి తెలియజేస్తున్నాయి?

నవచైనా తన విజయాలద్వారా యింతవరకెన్నడూ ప్రపంచమే ఎరుగని అభివృద్ధిని సాధించుకుంటూ సాగిపోతోందని రుజువవుతోంది.

ఇంతటి మహత్తర విజయాలను నవచైనా యెలా సాధించిందో తెలుసుకోవాలంటే

చదవండి! చందాదారుగా చేరండి!

చైనా పిక్టోరియల్

హిందీ, ఇంగ్లీషులలో చైనా నుండి వెలువడే సచిత్ర పక్షపత్రిక

అందరికి అవకాశమును కలిగించుచూ తగ్గింపు చందారేట్లు

1959 ఫిబ్రవరి నుండి సం॥ర చందా రు. 10/- లు

జనవరి 31 లోగా చేరితే సం॥ర చందా రు. 3/- మాత్రమే

(అందమయిన క్యాలెండరు ఉచితం)

2 సం॥ల చందా రు. 6/- లు మాత్రమే

(క్యాలెండరు గాక ఒక పిక్టోరియల్ ఆల్బమ్ కూడా ఉచితం)

వెంటనే ఈ క్రిందివారికి చందాలు పంపండి:

విశాలాంధ్ర ప్రచురణాలయం, బకింగ్‌హాంపేట, విజయవాడ-2

పీపుల్స్ బుక్ హౌస్, నెహ్రూరోడ్, హైదరాబాద్

Publicity Arts

రేడియో

హైద్రాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

శనివారం, డిసెంబర్ 20

ఉ॥ 6-30 సుప్రభాత్ (భ), 6-35 కార్యక్రమవివరణ, 6-40 భక్తిరంజని, 7-00 హైదరాబాద్ వి వలె 7-45 సంగీత శిక్షణ, 8-00 హైదరాబాద్ వి వలె, 8-15 హిం-వా, 8-30 హైదరాబాద్ వి వలె 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 హైదరాబాద్ వి వలె, 1-30 కె.డి. కటికర్ : హిందూస్థానీ గాత్రసంగీతము, 1-50 హైదరాబాద్ వి వలె, 2-00 శాస్త్రీయ సంగీత్ (భ) 2-10 ఉ-వా, 2-20 తీన్‌సాత్ : నిలయ విద్వాంసులు, 2-30 కె.డి. కటికర్ : హిందూస్థానీ గాత్రసంగీతము, 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 హైద్రాబాద్ వి వలె. 6-15 "నగరవాణి", 7-00 హైదరాబాద్ వి వలె, 7-15 ప్రస్థాన్‌త్రయీ: బ్రహ్మసూత్ర ప్రసంగము (హిందీ) భీష్మదేవ్ శాస్త్రి, 7-30 వయొలిన్ : నిలయ విద్వాంసుడు 7-45 విజ్ఞానశాస్త్ర సమీక్ష (ఉర్దూ) డాక్టర్ సైయిద్ హుస్సేన్ 8-00 విజ్ఞానశాస్త్ర సమీక్ష డాక్టర్ ఎమ్ జి. కృష్ణ, 8-15 వయొలిన్ : నిలయ విద్వాంసుడు, 8-30 రేడియో న్యూస్ రీల్, 8-40 విరామ సంగీతము, 8-45 చిత్రజగత్ (భ), 9-00 అం-వా, 9-15 ఉ-వా. 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము (ఢిల్లీ నుండిరిలే), 11-00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాద్-బి

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 7-00 తె-వా, 7-15 కంఠంపాటి లక్ష్మీనారాయణశాస్త్రి : వయొలిన్ [విజయవాడ నుండి రిలే], 7-45 హైద్రాబాద్ ఎ వలె, 8-00 అం-వా, 8-15 హైద్రాబాద్ ఎ వలె, 8-30 బాలానందం చిన్న పిల్లల కార్యక్రమము రారండోయ్, ఎర్రచిట్టి తల్లి నాటిక, చలిచలి చెమ్మక్క పాట, "గాంధీ శాతతో", మీ పకపకలు, 9-00 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 ఎన్.సి హెచ్. కృష్ణ మాచార్యులు : వయొలిన్ (ఎ-భ), 1-00 "వనితావాణి", [విజయవాడ నుండి రిలే], 1-30 హైదరాబాద్ ఎ వలె, 1-50 తె-వా, 2-00 బొమ్మరిల్లు, పిల్లల కార్యక్రమము. [విజయవాడనుండి రిలే], 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.14 మీ (4988 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము, విశేషాలేమిటి? మరువని మన బ్రతుకు, వావిలాలగేయం, వెలుగుబాట : మనవూరు-కొవ్వూరు, ఫిల్మ్‌గీతము (భ), జానపద గేయ శిక్షణ, మార్కెట్, సమీక్ష, ప్రకటనలు, ధరలు, వాతావరణము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, మర్రిచెట్టు క్రింద లోకాభిరామాయణం, 7-30 "సంగీతోత్సవము" [మద్రాస్ నుండి రిలే], 9-00 అం-వా, 9-15 "హాస్యవల్లరి", 9-30 హైద్రాబాద్ ఎ వలె, 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార తరంగిణి. 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 కంఠంపాటి లక్ష్మీనారాయణశాస్త్రి : వయొలిన్' 7-45 సంగీత శిక్షణ (హైద్రాబాద్ నుండి రిలే), 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 వనితావాణి మీ రేమి చేస్తూన్నారు : గ్రామసేవికతో పరిచయము చిలక చెప్పిన కథ [మూడవ భాగం] బాలవిహార్ మంగళం, 1-30 మధురమణి అయ్యర్, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 బొమ్మరిల్లు పిల్లల కార్యక్రమము రారండి తపాలాసంచి చలిచలి రూపకము బాల బృందము మనపాట చిలుక పలుకులు సెలవు, 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము. 7-30 "సంగీతోత్సవము" (మద్రాస్ నుండి రిలే), 8-30 రేడియో న్యూస్ రీల్ [ఢిల్లీనుండి రిలే], 8-40 "సంగీతోత్సవము" [మద్రాస్ నుండి రిలే] 9-00 అం-వా. 9-15 "హాస్యవల్లరి" [హైదరాబాద్ నుండి రిలే], 9-30 అఖిల భారత కార్యక్రమము గోపాల్ కృష్ణ: విచిత్రవీణ ఫర్హత్ జహాన్ బిబ్బో : గాత్రసంగీతము [ఢిల్లీ నుండి రిలే], 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ది నిజాంసుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్

టెండరు నోటీసు

మా నిర్ణీత నిబంధనలు, పరతులప్రకారము కనీసము 6.5 శాతము ఆర్గానిక్ నైట్రోజన్ కలిగియున్నట్టి, 6000 టన్నుల జి. ఎన్. ఆయిల్ కేక్ (ఎక్స్‌పెల్లర్) లేక దానిలో కొంతభాగము 250 టన్నులకు తక్కువకాకుండా యున్నట్టి దానిని సప్లయిచేయుటకుగాను సీల్డుటెండర్లు కోరబడుచున్నవి. 1959 జనవరి లోపుగా పూర్తి మొత్తము సప్లయిచేయుటకు లేక 1959 జనవరి నుండి ఏప్రిల్ వరకు పొడిగించబడు గడువులోపల సప్లయి చేయుటకుగాను ఎప్ ఒ ఆర్. పక్కర్‌నగర్ నిర్ణయములపై కొటేషనులు పంపవలెను.

టెండర్లు 29-12-1958 మధ్యాహ్నం 1-0 గం॥ వరకు యీ కార్యాలయములో తీసుకోబడును కోరబడిన డిపాజిట్ పైకము మొత్తము పరిమాణమునకు టన్నుకు రు. 5/- రేటుచొప్పున ఏ షెడ్యూలు బ్యాంకులోనైన "గుడ్‌ఫర్ పేమెంట్" అని సర్టిఫైచేసి చెక్కుద్వారా గాని లేక మా అకౌంట్స్ డిపార్టుమెంటులో నగదుకాని చెల్లించి అట్టి రసీదు టెండరు వెంట జతపరచవలెను. టెండరు యొక్క నిబంధనలను సెట్టు 1 కి రు. 1/- నగదు చెల్లించేయెడల యీ కార్యాలయము నుండి పొందవచ్చును. ఏ కారణము చూపక ఏ టెండరయిన పూర్తిగా కాని లేక కొంతభాగము గాని అంగీకరించుట లేక నిరాకరించుటకు మేము పూర్తి హక్కు గలిగియున్నాము.

ఆబిడ్ రోడ్
హైదరాబాద్-(దక్కన్) పర్చేజ్ ఆఫీసర్.

నేషనల్-ఎక్కో

మోడలు - 722
వినుటకు ఎంతో యింపైన రేడియో!

గోధుమ రంగులో చక్కని మాహగని క్యాబినెట్‌లో ఉన్న యీ సొగసైన మోడలు అదే రకపు రేడియోలలో సాటిలేనిది!

ఏ నేషనల్ - ఎక్కో వ్యాపారివద్దనైనా దానిని నేడే వినండి. ఈ మోడలు మీకు నిశ్చయముగ నచ్చుతుంది!



మోడలు 722 :
గోధుమ రంగు మాహగని క్యాబినెట్; 6 వాల్వులు, 3 బ్యాండులు. మోడలులు ఎ-722 ఎసి సెట్, యు - 722 ఎసి/డిసి సెట్. బి - 722 5 వాల్వులు, 3 బ్యాండుల బ్యాటరీ సెట్.

రు. 335/- నెట్

స్థానిక పన్నులు అదనము

జెనరల్ రేడియో & అప్లయెన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్
ఒపేరా హౌస్, బొంబాయి 4 • 3 మదన్ స్ట్రీట్, కలకత్తా 13 • 1/18 మౌంట్ రోడ్, మద్రాసు • 36/79 నిల్వర్ జూబ్లీ పార్క్ రోడ్, బెంగుళూరు తోగ్లియాన్ కాలనీ, చాందినీ చౌక్, ఢిల్లీ

GRA. 6400 (R)

ఫ్రీబర్ రోడ్ — పాట్న.

6 వ సంయుక్త వారము
అమియా చిత్రావారి

* డివెక్టివ్ *

తా॥ ప్రదీప్‌కుమార్, మాలాసిన్హా, కె.ఎన్. సింగ్, దేశిఇరాని, ధుమల్, జానీవాకర్.

దర్శకత్వం: శక్తిసామంత్. సంగీతం: ముకుల్ రాయ్.

రాయల్ లిబర్టి మనోహర్
హైదరాబాదు హైదరాబాదు సికిందరాబాదు

నేడు 3 ఆటలు:- 3-30, 6-30 మరియు 9-30

(Trupix) శ్రీ రామ్ పిక్చర్స్ విడుదల.

దేశంలో ఆహార పరిస్థితి

పరిశీలనకు కమిటీలను సమావేశపర్చే ప్రతిపాదన లేదు

న్యూఢిల్లీ, డిసెం 17

దేశంలోని ఆహార సమస్య పరిశీలనకు కేంద్ర మరియు రాష్ట్ర ఆహార కమిటీ సభ్యుల సంయుక్త సమావేశాన్ని జరిపే ప్రతిపాదన ఏదీలేదని కేంద్ర సహకారమంత్రి డా॥ పంజాబ్‌రావు దేశ్‌ముఖ్ నేడు లోకసభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ తెలియజేశారు.

కొన్ని రాష్ట్రాలలో ఆహార పథకం ఆహార సంఘాలు నెలకొల్పబడినవనీ, మిగిలిన రాష్ట్రాలలో అట్టి కమిటీల ఏర్పాటును గురించి ఆయా ప్రభుత్వాలుపరిశీలిస్తున్నవనీమంత్రిఅన్నారు

ఇంతవరకూ ఒక పార్టీయే-సోషలిస్టుపార్టీ-ఆహార సంఘాలతో సహకరించడానికి నిరాకరించినదని ఆహార మంత్రి శ్రీఎ పి జైన్ శ్రీబారువా ప్రశ్నకు జవాబిస్తూ అన్నారు.

.....

ఆస్పత్రినుండి కుక్క-ఎత్తుకెళ్లిన శిశువు

శాసన మండలిలో ప్రస్తావన

హైద్రాబాద్. డిసెంబర్ 18

కర్నూలులోని ప్రభుత్వ ఆసుపత్రి నుండి అప్పుడే జన్మించిన శిశువును కుక్క ఈడ్చుకొని వెళ్ళడం గూర్చి నిన్న శాసనమండలిలో ఒకప్రశ్న వేయబడినది- ఆ శిశువు తల్లిదండ్రులు ప్రభుత్వంనుండి సష్టాన్ని కోరుతూ కోర్టులో దావా వేశారని ఇంకా అదిపెండింగ్‌లో ఉన్నదన్నారుముఖ్యమంత్రి- ఈశిశువు మృతికి కారణమైన అధికారులపై డిపార్టుమెంటల్ విచారణ జరిగినదని గూడా వివరించారు.

పంచాయతీల గడువు ఐదేళ్లుండాలి

కర్నూలు జిల్లా సభలో అభ్యర్థన

కర్నూలు, డిసెంబరు 18

"గ్రామరాజ్యాలద్వారా గాంధీజీ కలలు కన్న రామరాజ్యం స్థాపించే బదులు మరల పంచాయతీ ఎన్నికల వల్ల పంచాయతీ రాజ్యాన్ని నాశన పరచడమే జరుగుతుంది" అని గత 15 వ తేదీన జిల్లా పంచాయతీ అధ్యక్షుల సంఘ కార్యవర్గ సభ్యుల సమావేశములో పైసంఘ అధ్యక్షులు శ్రీ డి. హనుమారెడ్డి తెల్పారు.

పంచాయతీ ఎన్నికల గడువును గురించి ప్రస్తావిస్తూ ఆయన "ఈ ఎన్నికల గడువును గురించి కొందరు పదవీ వ్యామోహమని అపార్థం చేసుకోవచ్చును. అయితే శాసన, లోక సభ్యుల పరిమితి, ప్రణాళిక పరిమితి కూడా ఐదు సంవత్సరాలే గడువు వున్నప్పుడు పంచాయతీల గడువు మాత్రము ఈ పరిస్థితుల్లోనే ఎందుకు పొడిగించ కూడదు?" అన్నారు.

తదుపరి ఈ క్రింది తీర్మానాలను తీర్మానించారు.

"పంచాయతీ గడువును మరిరెండు సంవత్సరాలు పొడిగించాలనీ ఈ విషయంలో ప్రభుత్వం వద్దకు శ్రీ డి. హనుమారెడ్డి నాయకత్వంతో హైదరాబాదు వెళ్ళేందుకు, తృతీయ జిల్లా మహాసభ శ్రీ శైలంలో జరిపేందుకు' తాలూకా సంఘాలు ఆళ్లగడ్డ' ఆలూరు, మార్కాపురం, నంద్యాల తాలూకాలు తప్ప, తదితర తాలూకాలు సక్రమంగా పనులు నిర్వహించడము లేదనియూ, యింకా తదితర అత్యవసర తీర్మానాలు చేశారు. ప్రత్యేక ఆహ్వానంపైన శ్రీ కె. పోలిరెడ్డిగారు యింకా తదితరులు హాజరైనారు.

అనాథ స్త్రీల శరణాలయం

"అనాథ స్త్రీలకోసం ఆంధ్రప్రదేశ్ స్త్రీ జనాభ్యుదయ శాఖవారిచే ఆళ్లగడ్డలో శరణాలయము ఈనెల ఆఖరు వారం నుండి ప్రారంభిస్తూన్నట్లు స్థానిక మహిళా సమాజ్ అధ్యక్షురాలు శ్రీమతి యం. సుశీలమ్మ తెలియజేస్తూన్నారు.

"అనాథ శరణాలయంలో చేరబోవు అనాథస్త్రీలు [అనగా 18 సం॥ లపై బడినవారు, 35 సం॥లు లోపు] డిసెంబరు 26 వ తేదీ లోపల ధరఖాస్తులు పంపుతూ, విద్యార్హతలో 5 వ తరగతి ఉత్తీర్ణులై వుండి, తమ పంచాయతీ అధ్యక్షులనుండి, గ్రామ మునుసబులనుండి అనాథ స్త్రీలని సర్టిఫికెటు ఉంచాలి"

పొట్టి శ్రీరాములు వర్ధంతి

"1958 లో భారతదేశంలో భాషా ప్రయుక్తంగా ఆంధ్రరాష్ట్ర అవతరణోత్సవము ఏర్పడడము అమరజీవి పొట్టి శ్రీరాముల భిక్షయే" అని జిల్లాకాంగ్రెసు కార్యాలయాలలో పొట్టి శ్రీరాములు ఆరవ వర్ధంతి సమావేశంలో పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పాలాది రామయ్య జోహార్లర్పించారు.

జిల్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ సి.యం. రామయ్య అమరజీవి శ్రీరాములుగారి జీవిత విశేషాలను విశదీకరించారు. శ్రీయుతులు మూంజీ నాంజీ [నిర్మాణ కార్యకర్త], తాలూకా కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ గనీఖాన్, పట్టణ మహిళా కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి పి. రామానుజమ్మ నాయుడు, పట్టణ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ యం. హనుసేనప్ప ప్రసంగించారు.

తర్వాత పొట్టిశ్రీరాములు ఆత్మశాంతికై మౌనంగా రెండు నిమిషాలు ప్రార్థన చేశారు. శ్రీ కె. లక్ష్మణ సింగ్ తాకూర్ వందన సమర్పణం చేశారు.

.....

సింహళేతరులకు భూముల అమ్మకం

నిషేధించడానికి సిలోన్ ప్రభుత్వ నిర్ణయం

కొలంబో, డిసెం 13

ప్రభుత్వం ఆమోదించిన ప్రాజెక్టులకై తేతప్ప దేశంలో భూములను సింహళేతరులకు అమ్మరాదని నిషేధించడానికి సింహళ ప్రభుత్వం నిశ్చయించింది.

కార్మిక మంత్రి శ్రీ టి. బి. ఇల్లింగర్త సేసింహళేతరులే భూములన్నికొనివేసి స్థిరపడగలరన్న భయం వెల్లడించిన అనంతరం యీ నిర్ణయం గైకొనబడింది.

టీ తోటల్లో సింహళ కార్మికులను తొలగించి సింహళేతరుల్ని నియమించరాదనికూడా ఆయన సూచించగా ప్రభుత్వం ఆమోదించింది.

— —

టిటో ఇండోనీషియా పర్యటన

జకార్తా, డిసెంబరు 18

యుగోస్లావియా అధ్యక్షుడు జోసెఫ్ బ్రోజ్ టిటో డిసెంబరు 28 న ఇండోనీషియా రాజధాని జకార్తాకు వస్తున్నాడు. ఆయనఇండోనీషియాలో పదిరోజులు పర్యటిస్తాడు.

వివాహాలు- నాడు, నేడు

ఆంధ్ర యువతిమండలిలో సమావేశం

హైద్రాబాద్, డిసెం 18

బర్కత్‌పురాలోని ఆంధ్ర యువతీ మండలి హాలులో డిసెంబరు 18 వ తేదీన శ్రీమతి మాడపాటి మాణిక్యమ్మ అధ్యక్షతను మహిళల సభ జరిగింది. "నూతన హిందూ ధర్మ చట్టము- వైవాహిక విభాగము"ను గురించి శ్రీ కాళోజీ నారాయణ రావు (ఎం ఎల్.సి.) ఉపన్యసించారు. వైవాహిక నియమావళి పుట్టుక, దానిలోని మార్పు, ఈనాటి శాసన సంబంధమైన చట్టమును గురించి వారు విశద పరచిరి. "విడాకులు" వల్ల సమాజములోని మార్పులు, అందువల్ల కలిగిన లాభ నష్టములను గురించి దానిని ఏ విధమున ఏ సందర్భమున ప్రజలకు వర్తింప జేసుకొనుటకు అవకాశముండునో, ఏ విధమున వైవాహిక బంధమును పటిష్ట పరచునో కూడ ఆయన తెలియజేసిరి.

మండలి సహాయక కార్యదర్శిని శ్రీమతి ఆవుల జయప్రద వందన సమర్పణ కావించిరి.

సంతాప తీర్మానం

విదుషీమణి, సుప్రసిద్ధ నాయకురాలు అగు శ్రీమతి టి. వరలక్ష్మి దేవి దివంగతులైనందున ఆంధ్ర యువతీ మండలి సభ్యురాండు సంతాపమును వెలిబుచ్చిరి.

సర్కీయ వరలక్ష్మిదేవి నగరములో ఎవరూ [దాయి] మిడ్ వైఫ్ శిక్షణ పొందని రోజులలో, "ఆయా" శిక్షణను పొంది, అనేకమంది సోదరీమణులకు సహాయము చేస్తూ "ఉమెన్ హెల్తులీగ్" అను సంస్థను స్థాపించి వెయ్యి రూపాయల విరాళముతో పర్సింగుకు కావలసిన పరికరములను కొని మహిళలకు సేవ యొనర్చిరి; "యాంటీ అండ్ ప్రినేటల్" క్లాసులను ప్రారంభించిరి; శిశు సంరక్షణ మొదలైన గ్రంథములను కూడ రచించిరి. ఈమె ఆంధ్ర యువతీమండలి సభ్యురాలు. దాయిలుగా 30-40 మంది సోదరీమణులను తర్ఫీదుచేసి పరీక్షలలో ఉత్తీర్ణులను కావించి చికిత్సాలయములలో వారికి ఉద్యోగములనిప్పించిరి. ఆమె కుమార్తెలకు సంతాపము తెలియజేయ బడినది.

(ఒ.వి)

— —

వెనుకబడిన వారి అభివృద్ధికి పథకం

నల్లగొండ, డిసెం 18

అణచబడిన తరగతులు హరిజనులు మున్నగువారి అభివృద్ధికి అనేక పథకాలు ప్రత్యేక సంఘ సేవాశాఖ ఆఫీసర్ శ్రీ బి కె. పెంటయ్య మార్గదర్శకత్వంలో అమలు జరపబడుతున్నవి.

త్రాగేనీటి బావుల త్రవ్వకం, హరిజన కాలనీల నిర్మాణం, వారికివిద్యా, వైద్య సౌకర్యాల కల్పన మున్నగు అంశాలు యీ పథకంలో ఉన్నవి. రు. 22,000 ఖర్చుతో బావుల త్రవ్వకం, మరమ్మతుపనులు జరిగినవి. రు. 70,500 ఖర్చుతో 50 యిండ్ల చొప్పునగల మూడు హరిజన కాలనీలు నిర్మించబడినవి. చిట్యాలలోని హరిజనకాలని "సంజీవినగర్"కు ఇటీవల ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు.

నిమ్నజాతులు, వెనుకబడిన తరగతులకు చెందిన 480 మందిగల 14 మిశ్రమ హాస్టల్స్‌కు రు. 72,000 కేటాయించబడింది. ఇదిగాకవరంగల్ సూర్యాపేటలలో 2 ప్రభుత్వ హాస్టల్స్‌కు రు. 68,000 కేటాయించబడింది. అందు 482 గురు హరిజన విద్యార్థులుంటారు. సంఘ సంక్షేమశాఖ మరో రెండు బాలికల హాస్టల్స్‌ను-నల్లగొండలో ఒకటి, సూర్యాపేటలో ఒకటి-నిర్వహిస్తున్నది. వీరి విద్యార్థులకు రు. 5120 వరకూ ఉచిత వేతనాలు యివ్వబడుతున్నవి.

కేంద్రం డబ్బుతో శిక్షణ మరియు ఉత్పత్తి కేంద్రం ఒకటి చర్లపల్లి గ్రామంలో యిటీవల కార్మిక మంత్రిచే ప్రారంభించబడింది. 40 మంది యిందునూలు వడకుట, తోలు పరిశ్రమ మున్నగు కుటీర పరిశ్రమలలో శిక్షణను పొందుతున్నారు. [ఎ. ఎన్. ఎస్.]

.....

అంతర్జాతీయ ఛాయా చిత్ర ప్రదర్శనంలో చైనాకు బంగారు పతకాల బహూకరణ

పెకింగ్, డిసెం 18

చెకోస్లావాకియాలోని బ్రాతిస్లావియాలో జరిగిన ప్రథమ అంతర్జాతీయ ఛాయా చిత్ర ప్రదర్శనంలో చైనాకు రెండు బంగారు పతకాలులభించాయి. నలుపు, తెలుపు ఛాయా చిత్రాలకు యీ ప్రథమ బహుమతులు లభించాయి. ఈ ప్రదర్శనలో 40 దేశాలు పాల్గొంటున్నాయి.

ప్రదర్శనకు వచ్చిన 642 ఛాయా చిత్రాలలో రెండు చైనీస్ ఛాయా చిత్రాలు ఉత్తమమైన వాటిగా ఎంపిక చేయబడ్డాయి.

హైదరాబాదు సాయం కళాశాల విద్యార్థి యూనియన్ సంయుక్త కార్యదర్శి శ్రీ కె. వీరభద్రప్ప అకాలమరణానికి సంతాప సూచకంగా 17వ తేదీన విద్యార్థులు అధ్యాపకులు సమావేశమై మృతుని ఆత్మశాంతికయి ప్రార్థించారు. నాడు కాలేజి మూసివేయబడింది.

ఆంధ్రాభ్యుదయోత్సవాల

సందర్భంగా శుక్రవారం సాయంత్రం నిజాం కళాశాలావరణలో జరిగే సభకు శ్రీ రాయప్రోలు సుబ్బారావు అధ్యక్షత వహిస్తారు. డా॥ దివాకర్ల వెంకటావధాని, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (ఎం-ఎల్-ఏ ప్రసంగిస్తారు.

నేడు సా॥ 3-30 నుండి గొప్ప విడుదల.

పక్షిరాజా వారి * ఆజాద్ *

తా॥ దిలీప్‌కుమార్, మీనాకుమారి, ప్రాణ్, అచలసహదేవ్, ఓంప్రకాష్

నిర్మాత దర్శకులు:- యస్. యం. యస్. నాయుడు.

సంగీతం:- సి. రాంచంద్ర.

మినర్వా- సికింద్రాబాద్,

నేడు 3 ఆటలు; 3-30, 6-30 మరియు 9-30 గం॥

(Cima)

దేశంలో 25 వేల బేల్సు వస్త్రం నిల్వలు

వాటిని త్వరలో ఖాళీచేయించ గలమని లాల్ బహదూర్ ఆశాభావం

న్యూఢిల్లీ, డిసెం 18

వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నిన్న రాజ్యసభలో టెక్సుటైల్ విచారణ కమిటీ నివేదికపై జరిగిన రెండుగంటల చర్చలో జోక్యంకల్గించుకొంటూ దేశంలో ఉన్న వస్త్రాల నిల్వల్ని త్వరలో ఖాళీచేయించగలమనే ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

ఈ నిల్వలు 25,000 బేల్సువరకూ తగ్గినట్లు మంత్రి వెల్లడిచేశారు. ఇటీవలయీ సమస్యపై తాను పరిశ్రమ ప్రతినిధులతో చర్చలు జరిపానన్నారు.

డిసెంబర్ 22 వ తేదీన శ్రీ ఎస్. ఏ- డాంగే తదితర కార్మిక సంస్థల ప్రతినిధులు పార్లమెంటే సమావేశంలో వివిధ మిల్లులలో 8 వేల ఆటోమేటిక్ మగ్గాలను ప్రవేశపెట్టే ప్రశ్న పరిశీలించబడుతుందని శ్రీ శాస్త్రి అన్నారు.

నేటిరాత్రి నేటిరాత్రి

జంటనగరములలో మిక్కిలి వినోదకరమైన చిత్రం

పెళ్లికిముందు, పెళ్లికితర్వాత నవరసభరితంగా నడచిన నవీన చిత్రం

వేలాది ప్రజలను ఆకర్షించుచున్నది.



నటవర్గము:- నాగేశ్వరరావు, జమున, రంగారావు, రాజసులోచన, ఆర్. నాగేశ్వరరావు, రమణారెడ్డి.

దీపక్ మహల్ హైద్రాబాద్. ప్యారడైజ్ సికింద్రాబాద్.

రాజరాజేశ్వరి - వరంగల్.

ఆటల సమయములు:- 2-15, 6-0', 9-30 గంటలకు'.

నవయుగ రిలీజ్.

(Cima)

ఇంపైన 14 వ సంయుక్త వారము
కుటుంబములకు అత్యుత్తమ ఆకర్షణీయ చిత్రము.

సంగీతా వారి ఇంటి గుట్టు

నటవర్గము: సావిత్రి, ఎన్. టి. రామారావు, రేలంగి, రాజసులోచన, పుష్పవల్లి, గుమ్మడి, ఆర్. నాగేశ్వరరావు, సూర్యకాంతం, మహంకాళి వెంకయ్య.

దర్శకత్వం: వేదాంతం రాఘవయ్య. సంగీతం: ఎమ్. ఎస్. ప్రకాష్.

ఒకే పర్యాయము:

రీగల్ హైదరాబాద్. శ్రీశాయ్ బొల్లారం.

నేడు 3 ఆటలు: 2-45 6-00 మరియు 9-30 గం॥

మరియు సుందర్ - ఖమ్మం. నాగేశ్వర్ - కొత్తగూడెం. మార్కండేయ - వరంగల్..
(Trupix) రాధాకృ - మహబూబ్‌నగర్ ఫ్రమియా విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

చలనచిత్ర చరిత్రలో ఎన్నడూ తెరనలంకరించని అద్భుత చిత్రము.

ది టెన్ కమాండ్‌మెంట్స్

పంచరంగుల చిత్రము

PLAZA - ప్లాజా

Secunderabad, సికింద్రాబాద్.

ఫోన్: 6555.

ప్రతిరోజు 2 ఆటలు: 5-0 & 9-15 గం॥
ఆదివారము ఉ॥ 10-0 గం॥ ప్రత్యేక ఆట.

ప్రవేశరుసుము:- రు. 3/50 మరియు రు. 3/- లకు మాత్రము.

ప్రతి రోజు ఉ॥ 11-0 గం॥ నుండి 1-0 గం॥ వరకు అడ్వాన్సు బుకింగ్.

రు. 3/50, 3/-, 1/80 & న. పై. 90/-

నేడే సా॥ 2-30 గం॥ నుండి విడుదల,

ముల్కరాజ్ భాక్రి వారి

* రాజసింహాసన్ *

తారాగణం: అమిత, మహిపాల్, చంద్రశేఖర్, సుందర్.

దర్శకత్వం: కుందన్‌కుమార్.

చిత్రా - సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

(Cima) అమర్ పిక్చర్స్ విడుదల.

3 వ మహత్తర వారము
విజయ ప్రొడక్షన్స్

* మాయాబజార్ *

(తెలుగు)

తా॥ సావిత్రి, ఎన్. టి. రామారావు, నాగేశ్వరరావు, గుమ్మడి, ఎస్. వి. రంగారావు, రేలంగి, సంధ్య, సూర్యకాంతం, రమణారెడ్డి, మరియు ఆర్. నాగేశ్వరరావు.

సాగర్- హైదరాబాద్.

ఆటలు: 2-45, 6-15, 9-30 గం॥

(Trupix) విజయ విడుదల.

అన్నిటా నెహ్రూ-వినోబా అంగీకారం

గంగాడ్ గ్రామంలో మూడు గంటల పాటు చర్చలు; బహిరంగ సభలో ప్రసంగాలు

అహ్మదాబాద్, డిసెం 18

భారతప్రధాని శ్రీ నెహ్రూ నిన్న సాయంత్రం గంగాడ్ అను గ్రామానికివెళ్ళి భూదానోద్యమపిత ఆచార్యవినోబాభావేతో మూడు గంటల పాటు భూమిసమస్యను గురించి, జాతీయాభివృద్ధి సంఘం ఇటీవలి నిర్ణయాన్ని గురించి, కాంగ్రెస్ కార్యవర్గ తీర్మానాన్ని గురించి చర్చించారు.

ఈ విషయాన్ని నిన్న విలేఖరుల గోష్ఠిలో నెహ్రూ వెల్లడించారు.

ప్రధాని నెహ్రూ గంగాడ్ గ్రామములోని ఒక ప్రాథమిక పాఠశాలలో బసచేసిఉన్న వినోబాజీ దరిజేరి పాదాభివందనం చేసిన పిమ్మట ఒకగదిలోకి పోయి చర్చలు ప్రారంభించారు. నెహ్రూ పాదాభివందనంచేసి తనతో కలసినడుస్తుంటే ఆచార్యభావేఆనంద బాష్పాలు రాల్చారు. వారిద్దరూ గదిలోకివెళ్ళిన తరువాత యెవ్వరుగాని మాట్లాడకుండానే అయిదునిముషాలు గంభీరప్రశాంతి ఆవరించింది. అప్పుడు ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీమన్నారాయణవచ్చి ఆచార్య భావేను ఆరోగ్యము బాగు లేదా అని ప్రశ్నించి మౌనాన్ని భంగపరిచారు.

ప్రధాని నెహ్రూ గంగాడ్ చేరిన వెంటనే 12-30 లకు ఆచార్యభావేను కలసి గంటసేపు మాట్లాడి ప్రక్కనే ఉన్న ఒకగదిలో కాస్సేపు విశ్రాంతి గైకొన్నారు. తరువాత మరోగంటసేపు ఇరువురూ మాట్లాడుకున్నారు. పిమ్మట సమీపంలోని ఒకపచ్చికమైదానంలో జరిగిన ఒక బహిరంగసభలో ప్రసంగించడానికి కలసివెళ్ళారు. బహిరంగ సభ అనంతరం మళ్ళీ ప్రధాని నెహ్రూ ఆచార్యభావేలు మరోగంట పాటు చర్చలు జరిపారు.

నేడు ఉభయులూ అహ్మదాబాద్‌కు 22 మైళ్ళ దూరానగల ఖాన్‌లా అనుచోట తిరిగి చర్చలు కొనసాగించడానికి నిన్న నిర్ణయించబడింది.

మీచర్చలపట్ల మీరుతెలిపినఅంశాల పట్ల భావేదృక్పథం ఎలాఉందని ఒక విలేఖరి ప్రశ్నింపగా ఆయన దృక్పథం అనుకూలంగానే ఉన్నట్లు భావిస్తున్నానని నెహ్రూ జవాబిచ్చారు.

నెహ్రూ ప్రసంగం

బహిరంగ సభలో ఇరువురూ 70 నిముషాల పాటు పాల్గొన్నారు.

బహిరంగ సభలో మాట్లాడుతూ ప్రధాని నెహ్రూ భూమి ప్రజలకు-పంచాయతులకు చెందాలన్న ఆచార్యభావే అభిప్రాయంతో తానేకీభవిస్తున్నట్లు ప్రకటించారు. భారత దేశం వంటిదేశంలో వ్యావసాయిక ప్రాధాన్యాన్ని కాదనజాలమనీ అలాగేగ్రామ సహకార సంఘములుకూడా ప్రముఖపాత్ర నిర్వహించాల్సి ఉన్నాయనీ నెహ్రూ ఉద్బోధించారు. కొన్ని గ్రామాలకుకలిసి ఒకసహకారసంఘం ఏర్పాటుగాని, ఆసంఘములలో అధికారుల జోక్యంగాని తనకిష్టంలేదని నెహ్రూ ప్రకటించారు. గ్రామాభ్యుదయానికి పంచాయతులు, సహకార సంఘములు, విద్యాలయాలు ప్రధానమయిన పునాదులని ఆయన పేర్కొన్నారు.

ప్రభుత్వమే ఆహారధాన్యాలటోకు వ్యాపారాన్ని నిర్వహించదలిచిన అవసరాన్ని, గ్రామపరిశ్రమలు పెంపొందించాల్సిన ఆవశ్యకతను కూడా నెహ్రూ బహిరంగసభలోవివరించారు దేశాభ్యుదయ సమస్య పార్టీ సమస్య కాదని ఆయన అన్నారు.

వినోబాజీ ప్రసంగం

వినోబాజీ కూడా [గుజరాతీలో] ప్రసంగిస్తూ తనకూ ప్రధాని నెహ్రూకూ అభిప్రాయాలలో దాదాపు సామ్యమే ఉన్నదని ప్రకటించారు. ఎక్కడైనా భేదాభిప్రాయంవస్తే వివరాలలో మాత్రమే. గంగాయమునల వలె అవివేరుగా ప్రవహించినా ఒకేచోట కలుస్తాయి అని వినోబాజీ అన్నారు. ఈనాడు దేశాభ్యుదయానికి అందరినీ సమీకరించడమే ప్రధాన సమస్య అని వినోబాజీ ప్రస్తావించారు ప్రజలంతా భూమిసమస్యపట్ల ప్రభుత్వ నిర్ణయాలకోసం వేచియున్నారు. వారికి ఆ నిర్ణయాలు లభించిన తరువాత వారుతప్పక ప్రణాళికా పథకాలలో పాల్గొని శ్రద్ధచూపుతారు అని వినోబాజీ తన దృక్పథాన్ని వెల్లడించారు. ప్రణాళికా విజయానికి జనశక్తి అవసరమని ఆయన ఉద్బోధించారు.

మెదక్ జిల్లాలో ప్రాజెక్టుల పని

ఇరిగేషన్ సమావేశంలో సమీక్ష

మెదక్, డిసెం 18

ఇరిగేషన్ మంత్రి శ్రీ జె-వి- నరసింగ రావు డిసెంబర్ 14 వ తేదీన సంగారెడ్డి బేసిక్ శిక్షణ పాఠశాలలో జరిగిన మెదక్ జిల్లా ఇరిగేషన్ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ మహబూబు నగరం జిల్లాలో 1,93,395 ఎకరాలకు 6940 చెరువులున్నవనీ, అందు 580 చెరువులు పబ్లిక్ వర్క్స్ శాఖ స్థాయికి తేబడినవనీ అన్నారు. 2877 చెరువులకు ఒక్కొక్కదానికి 10 ఎకరాలు లేక అంతకు తక్కువ భూమి ఉన్నదనీ, వాటిని రెవిన్యూశాఖ నిర్వహిస్తున్నదనీ అన్నారు.

ద్వితీయ ప్రణాళికా కాలములో సంగారెడ్డిలోని నాకవాగు, నారాయణఖేడ్ లోని నాలవాగు మీడియం సైజు ప్రాజెక్టులు సంకల్పించబడినవనీ అవి వరుసగా, 2,200ఎకరాలు, 8000 ఎకరాల భూమిని సేద్యం చేస్తాయనీ మంత్రి అన్నారు. మంజీరా ఉపనది నాకవాగు నీటిని వినియోగించుకొని సంగారెడ్డితాలూకాలో ఒక రిజర్వాయర్ నిర్మింపబడుతుంది.

మంత్రి జిల్లా ఇరిగేషన్ నలహా సంఘముల విలువను పేర్కొని యీ విషయమై భారతసేవకసమాజ్ చెప్పుకోదగిన పని చేస్తున్నదన్నారు ప్రజల శక్తిని దేశాభ్యున్నతికి సమీకరించాలన్నారు.

ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ శ్రీ బాలాప్రసాద్ యింతవరకూ జరిగిన కృషిని సమీక్షిస్తూ 286 చెరువుల మరమ్మతు పనులు పూర్తయినవన్నారు.

చర్చలో శ్రీయుతులు పి-వి-రాజేశ్వర్ రావు, వెంకటేశ్వరరావు, జె-రామరెడ్డి, రామచంద్రారెడ్డి, అప్పారావు షేట్కర్ ప్రభృతులు పాల్గొన్నారు. కలెక్టర్ శ్రీ సేట్ మంత్రికి స్వాగతంచెప్పారు. శ్రీ కృష్ణమాచారి వందనసమర్పణం గావించారు.

జోన్‌లోని అన్ని రాష్ట్రాలకు ధరల నిర్ధారణ

గుంటూరు రైసుమిల్లర్లసంస్థ కార్యదర్శి సూచన

గుంటూరు, డిసెం 18

గుంటూరు పట్టణ రైస్ మిల్లర్ల సంఘ కార్యదర్శి శ్రీ కె. సాంబశివరావు ఈ విధంగా ప్రకటిస్తున్నారు:

"లోగడ కేంద్రాహార మంత్రి శ్రీ జైన్ హైదరాబాదు వచ్చినప్పుడు మిల్లర్లతో మాట్లాడుతూ కొత్త సంవత్సరపు ఆహార పద్ధతిని నవంబరు అఖరులోపల మిల్లుల ప్రతినిధులతో గూడ సంప్రదించి యేర్పాటుచేసెదమనిచెప్పినారు. దరిమిలా ప్రధాన మంత్రి మొత్తం ఆహార వ్యాపారమును రాష్ట్రములద్వారా చేయించెదమనీ, మధ్యవర్తకులు అధిక లాభములను పొందుచున్నారనీ ధరలు పెంచుచున్నారనీ రాష్ట్రాలచేత వ్యాపారములు చేయించిన యెడల ధరలు నిలకడగా వుండగలవని పత్రికలలో ప్రకటనలు చేసినారు. ధరలు యెందుకు పెరుగుచున్నవో యెవరూ ఆలోచించుట లేదు. ప్రతివారు మధ్యవ్యాపారస్తులు సరుకు నిల్వచేసి ధరలు పెంచుతున్నారని చెప్పుచున్నారు అది సబబుగాదు. అసలు ఆహార వ్యవస్థీకరణ విధానం సక్రమముగాలేదు. ఏలనన, నాలుగు రాష్ట్రములు మద్రాసు, మైసూరు, ఆంధ్ర, కేరళలను ఒక జోనుగా ఏర్పాటుచేసి ఉన్నారు. ఆంధ్రలో కొన్ని జిల్లాలలోమటుకే ప్రొక్యూరుమెంటు ధరను నిర్ధారణ చేసియున్నారు. మిగతా రాష్ట్రములలోగాని మిగతా రాష్ట్రములకు ఆనుకొనియున్న జిల్లాలలోగాని ధర నిర్ధారణలేదు. ఆలాటి సమయములలో మిగతా రాష్ట్రముల వారు ఆంధ్ర రాష్ట్రమునకువచ్చి వారి గిట్టుబాటు ధరల ప్రకారం ఖరీదు చేయుచున్నారు. వారికి యేవిధమైన కంట్రోళ్ళులేవు. వారు ఖరీదుచేసే బియ్యము గిట్టుబాటు ధర ప్రకారము వర్తకులు ధాన్యమును రైతులవద్దనుండి ఖరీదు చేయుచున్నారు. రైతులకు యేలాటి కట్టుబాట్లు లేనందున వారికి తోచిన ధర వచ్చినప్పుడు ధాన్యము విడుదల చేస్తున్నారు. కాని పేపరుప్రకటనలలోప్రతివారు వాడుకదార్లకు సరియైన ధరకు బియ్యం అందడము లేదనిన్నీ రైతులకు సరియైన ధర యివ్వడము లేదనిన్నీ మధ్య వర్తకులే అధిక లాభములు పొందుచున్నారని తెలుపుట చాల శోచనీయము. కేరళ ప్రభుత్వమే మార్కెటులో అధిక ధరలకు తగుచుండగా వ్యాపారస్తులను నిందించుట చాలా అసమంజసము.

డిసెంబరులోనే కొత్త పద్ధతిని అమలుపరచెదమని చెప్పుచు యీ రోజు వరకు ఒక ఖండితమైన పద్ధతిని వెలువరచలేదు. ఇంతవరకు బైజాంనుంచిగాని ఆంధ్రప్రదేశ్‌నుంచిగాని కొత్త సరుకు, బియ్యము రూపముగా కాకుండగనే ధాన్యము రూపకంగా మద్రాసుకు, కొచ్చిన్‌కు యెన్నివేల బస్తాలు యెగుమతిఅయినవో లెక్కలు చూచి వయెడల తెలియగలవు. అక్కడ ఆ రాష్ట్రములలో ధాన్యమునకు, బియ్యమునకు కంట్రోలు లేకపోవడముచేత వారు యీ రోజున ఆంధ్ర రాష్ట్రములోని మార్కెటులో ధాన్యము యే ధరకు కొనుచున్నది గవర్నమెంటువారు సక్రమముగా విచారించినయెడల తెలియగలదు. మిల్లులవారు యీ రోజున ధాన్యమును కొని బియ్యమును మన మార్కెటులో విక్రయించవలెనన్న గిట్టుబాటు లేకుండా వున్నది.

ఈ రోజువరకు గవర్నమెంటువారు పాలిసీని ప్రజలకు తెలుపుటలేదు. కాని నిన్నటి గవర్నమెంటువారు ధాన్యం వ్యాపారము చేయుట ప్రస్తుతము రద్దుచేసినటుల ప్రకటించినారు. లోగా శ్రీ నెహ్రూ చేసిన ప్రకటనకు ఇది చాల విరుద్ధముగా నున్నది. ఇదంతయు చూడగా వ్యాపారస్తులకు భయాందోళనలు కలుగుచున్నవి. గవర్నమెంటువారు ధాన్యం మార్కెటులోకి వచ్చునపుడు యే విధమైన పద్ధతులు పెట్టకుండా యితర రాష్ట్రములలోని వారు ఆంధ్ర రాష్ట్రములో కొనే రేట్ల ప్రకారమే ఆ వర్తకులను కొననిచ్చి వారి దగ్గరవున్న సరకులకు యేదో ఒకనిర్ధారణచేసి నిర్బంధముగా వర్తకులవద్దనుంచి సేకరించే వుద్దేశ్యముతో వున్నారని తోచుచున్నది.

జోనులో వున్నటువంటి నాలుగు రాష్ట్రములలోను ధరలను నిర్ధారణ చేయవలెను. జోనులో కూడా ఒక రాష్ట్రమునుండి ఒక రాష్ట్రమునకు పోవుసరుకుకు యేదైనాఅనుమతి పత్రములు పెట్టవలెను. గవర్నమెంటువారు నిల్వ చేయవలసిన సరుకును ధాన్య రూపకముగా ఖరీదుచేసి నిల్వవుంచిన యెడల సరుకు చెడిపోకుండా యెక్కువ రోజులు నిల్వయుండి వాడుకదార్లకు పనికి వచ్చునట్లుండును.

కనుక కాలయాపన చేయకుండా గవర్నమెంటువారు యిప్పటికైననూ తొందరగా పద్ధతిని ఆలోచించి వారు అమలుపరచు పద్ధతి ఫలానా రోజు నుంచి చేయబోవుచున్నామని ప్రజలకు తెలిపిన యెడల అటు వర్తకులకు అపకారము జరుగకుండావుండును. రైతు తన ధాన్యమును మార్కెటులో విక్రయించుటకు వీలుగా వుండును".

నోటీసు - రామపరం మున్సఫ్ కోర్టులో - ఖమ్మం జిల్లా

ఒ. ఎస్ $\frac{41}{1}$/1958.

వాది:- బండారుపల్లె రంగారావు - బూరుగుంపాడు,
ప్రతివాదులు:- బచ్చువీరయ్య వగైరాలు - బూరుగుంపాడు.

1 ప్రతివాది - బచ్చు వీరయ్యకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా.
వాది, నీవగైరాలమీద పైనంబరున స్పెసిఫిక్ రిలీఫు యాక్టు 27 మరియు 28 సెక్షన్ల ప్రకారం దావా చేసి యున్నాడు. మరియు సి. పి. .సి 94 సెక్షన్ 39 ఆ 1 .2. 3 రూలు ప్రకారం 97/1958 ద్వారా టెంపరరీ ఇంజంక్షన్ ఆర్డరు యిప్పించమని పిటిషన్ యున్ను దాఖలు చేసి యున్నాడు గనుక నీకు యిందుకు యేమైనా ఆక్షేపణలు వుండుతీరుకు తెలియజేసుకోగలందులకు 29-12-58 తేదీకి వాయిదా వేయబడియున్నది.
కాబట్టి నీకు యేమైనా ఆక్షేపణలు వుండుతీరుకు సదరు వాయిదా రోజు ఉదయం 10 గంటలకు కోర్టులోహాజరై తెలియపర్చుకోగలవు - లేనితీరుకు నిన్ను యక్సుపార్టీచేసి తీర్పు యివ్వబడునని యిందుమూలముగా తెలుసుకునేది.

యీనోటీసు నేను ది తేదీన నాశీలు - మరియు దస్తఖతుతో జారీ చేయనైనది.

సం. ....
10.12

శిరస్తెదారు మున్సఫ్ కోర్టు, పాల్వంచ
హెడ్ క్వార్టరు రామవరం.

క్రిస్మస్‌కు ప్రత్యేక ఆకర్షణ.

25-12-58 గురువారం సా॥ 3 30 నుండి ప్రారంభం

గోల్డెన్‌మూవీస్ సమర్పించు

"టాక్సి 555"

తా॥ ప్రదీప్‌కుమార్, షకీల, మహిపాల్, అజీర (మదర్ ఇండియా ఖ్యాతి) సుందర్, మారుతి.

దర్శకత్వం: లేఖ్‌రాజ్ భక్రి, సంగీతం: సర్దార్ మాలిక్.

ఒకే పర్యాయము:

అశోక్ హైదరాబాద్. మనోహర్ సికింద్రాబాద్.

విజయ విడుదల.

(Trupix)

నేడు సా॥ 2-45 గం॥ గొప్ప విడుదల

ప్రభా ప్రొడక్షన్‌వారి

* ఆడపెత్తనం *

[తెలుగు]

తా: అంజలీదేవి, నాగేశ్వరరావు, రేలంగి, కన్నాంబ, రాజసులోచన, గుమ్మడి.

దర్శకత్వం: ఎ. సుబ్బారావు. సంగీతం: రాజేశ్వరరావు.

కమల్ హైదరాబాదు.

(Cima) (యస్. యన్. ఎ. పి. రిలీజ్)

పసంద్ ప్రసన్న 18 వ సంయుక్త వారము.

వివాహితులకు శుభవార్త! ఉత్తమ వినోద చిత్రము.

అనుపమ వారి

"తలాఖ్"

ప్యాలెస్ హైదరాబాద్. అజంతా సికింద్రాబాద్.

నేడు 9 ఆటలు:- 9-30, 6-30 మరియు 9-30 గం॥

ప్రకాశ్ పిక్చర్స్ విడుదల.

(Trupix)

నేడు 2-30 గంటలకు విడుదల

మహి ప్రొడక్షన్సు

శ్రీ గౌరీ మాహాత్మ్యం

(తెలుగు)

నటవర్గము: ఎన్. టి. రామారావు, శ్రీరంజని, రేలంగి, ముక్కామల, సీత, సూర్యకాంతం, బాలకృష్ణ.

రాజేశ్వర్ సికింద్రాబాద్.

ఆటలు:- 2-30, 6-00, మరియు 9-0 గం॥

అతిత్వరలో

వినోదావారి దేవదాస్ (తెలుగు)

తా: నాగేశ్వరరావు, సావిత్రి, ఎన్. వి. రంగారావు.

ఉదయ శ్రీ పిక్చర్స్ విడుదల.

Edited Printedand Published by N. Naotham Reddy M. A. for the GolkondaPublication Ltd at the Golkonda Press Hyderabad (A. P.)

6 వ సంయుక్త వారము.

కుటుంబములతో నేడేచూచి ఆనందించండి.
నగరములోని సమస్య! మీరు చూచారా!!

హోమి వాడియా వారి

జంబో

(హిందీలో పూర్తి పంచరంగుల చిత్రము)

తా॥ చిత్రా, ఆజాద్ (జంబో) కృష్ణకుమారి, అచలసహదేవ్, బి.యమ్. వ్యాస్, షేక్, పెడ్రో, (ది రెడ్ బొంబే).

ప్రభాత్ హైద్రాబాద్. & అలంకార్ సికింద్రాబాద్.

నేడు 9 ఆటలు: 9-15, 6-15 మరియు 9-30 గం॥

కాంప్లిమెంటరీలు చెల్లవు.

చిత్రా రిలీజ్.

(Cima)

26-12-58 శుక్రవారమునుండి మహత్తరమైన విడుదల:

ఉత్తమ పౌరాణిక గాథా చిత్రము.

భాస్కర్ ప్రొడక్షన్సు

పార్వతీ-కల్యాణమ్

(తెలుగు)

నటీనటులు :- * కృష్ణకుమారి, * బాలయ్య, * గుమ్మడి, * రాగిణి, నాగయ్య, * సంధ్య, * రమణారెడ్డి.

దర్శకత్వం: భాస్కర్ రావు. సంగీతం: ఘంటసాల. కెమెరా: కమల్ ఘోష్.

ఒకే పర్యాయం:

సాగర్ హైద్రాబాదు. రాజేశ్వర్ సికింద్రాబాద్.

మరియు మార్కండేయ-వరంగల్.

(చిత్రా యారిలీజ్)

(TruPix)